News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :234 | ఖమ్మం | బుధవారం, అక్టోబర్ 9, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# హర్యానాలో కమలం హ్యాట్రిక్ : కాశ్మీర్‌లో కూటమి మ్యాజిక్

- అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని ఫలితాలు.. సర్వేలు ఉల్టాపల్టా
- హర్యానాలో 48 సీట్లతో మళ్లీ పవర్‌లోకి బీజేపీ
- 37 సీట్లకు పరిమితమైన కాంగ్రెస్.. ఖాతా తెరవని ఆప్
- జమ్మూకాశ్మీర్‌లో ఎన్సీ, కాంగ్రెస్ కూటమి హవా
- 48 సీట్లలో కూటమి విజయం.. 29 సీట్లకు బీజేపీ, 3 సీట్లకు పీడీపీ పరిమితం
- 90 సీట్లకుగాను 48 సీట్లతో కమలం పార్టీ గెలుపు

వివరాలు 2లో..

హర్యానా, జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని ఫలితాలు వెలువడ్డాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలన్నీ తారుమారయ్యాయి. హర్యానాలో కాంగ్రెస్ గెలుస్తుం దని, జమ్మూకాశ్మీర్ లో హంగ్ వస్తుందని సర్వే సంస్థలు అంచనా వేయగా.. రెండు చోట్లా తలకిందులైంది. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ వరుసగా మూడోసారి జయకేతనం ఎగురవేసింది. రాష్ట్ర చరిత్రలోనే హ్యాట్రిక్ సాధించిన ఏకైక పార్టీగా అవతరించింది. జమ్మూకాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత జరిగిన తొలి అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ కూటమి సత్తా చాటింది. హర్యానా, జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు ఇటీవల పోలింగ్ జరగగా.. మంగళవారం ఎన్నికల సంఘం ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితాలను ప్రకటించింది. హర్యానాలో తొలి రౌండ్లలో కాంగ్రెస్ ఆధిక్యంలో కొనసాగడంతో ఆ పార్టీ శ్రేణులు ముందస్తుగానే వేడుకలు మొదలుపెట్టాయి. కానీ క్రమంగా బీజేపీ

# అక్టోబర్ నెలాఖరులో అసెంబ్లీ..

## కొత్త రెవెన్యూ చట్టాన్ని ఆమోదించే అవకాశం

- ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం యోచన
- కొత్త రెవెన్యూ చట్టాన్ని ఆమోదించే అవకాశం
- మూసీ ప్రక్షాళన, హైడ్రా, రైతు భరోసా తదితర అంశాలపై చర్చ
- దసరా తర్వాత కేబినెట్ మీటింగ్ పెట్టి నిర్ణయం తీసుకునే చాన్స్

హైదరాబాద్, : ఈ నెలఖారులో అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నది. ఇందుకోసం దసరా తర్వాత కేబినెట్ సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిసింది. వీలైనంత త్వరగా కొత్త రెవెన్యూ చట్టాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తున్నది. కొత్త ఆర్వోఆర్%-%2024 ముసాయిదాపై అభిప్రాయ సేకరణ కూడా పూర్తయింది.కొన్ని మార్పుచేర్పులుంటే చేసి బిల్లును ఫైనల్ చేశారు. ఈ నెలఖారులోగా కొత్త రెవెన్యూ చట్టం అమల్లోకి తీసుకొస్తామని ఆ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇప్పటికే వెల్లడించారు. దీంతో అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి ఆర్వోఆర్ బిల్లుకు ఆమోదం తెలిపే అవకాశం ఉందని సెక్రటేరియెట్ వర్గాలు వెల్లడించాయి. అలాగే హైడ్రాకు అధికారాలు కల్పిస్తూ ఇటీవల ఆర్డినెన్స్ తెచ్చారు. దానికి సంబంధించి కూడా అసెంబ్లీలో బిల్లు పెట్టి, చట్ట సవరణ చేయాల్సి ఉంది.



**ఫోర్త్ సిటీపైనా చర్చ..**

మూసీ ప్రక్షాళన, హైడ్రా కూల్చివేతలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు అసెంబ్లీ వేదికగా కౌంటర్ ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నట్టు తెలిసింది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో ఫామ్‌హౌస్‌లు, ఇండ్లు కట్టుకున్న బీఆర్ఎస్ పెద్దల బాగోతాన్ని అసెంబ్లీలో బయటపెట్టాలని ఆయన యోచినస్తున్నట్టు సమాచారం. అలాగే మూసీ ప్రక్షాళనపై ప్రతిపక్షాలు ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో దానిపైనా అసెంబ్లీలో చర్చించేందుకు సీఎం సిద్ధమయ్యారు. బీఆర్ఎస్ హయాంలో మూసీ ప్రక్షాళనకు తీసుకున్న చర్యలు, తెచ్చిన జీవోలు, చేసిన ఖర్చు, నిర్వాసితులకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామన్న అప్పటి ప్రభుత్వ పెద్దల హామీలు.. ఇలా అన్ని అంశాలను సభ ద్వారా ప్రజలకు చెప్పాలని సీఎం భావిస్తున్నట్టు తెలిసింది. ఇక సాగు భూములకే రైతుభరోసా ఇవ్వాలని నిర్ణయించిన ప్రభుత్వం.. దీనిపై కేబినెట్ సబ్ కమిటీ వేసి ప్రజల నుంచి అభిప్రాయాలు స్వీకరించింది. వాటిపైనా అసెంబ్లీలో చర్చించి, రైతుభరోసా గైడ్ లైన్స్ ను ఫైనల్ చేయాలని భావిస్తున్నది. నిజానికి ఈ దసరా నుంచే రైతుభరోసా ఇవ్వాలని ప్రభుత్వం తొలుత అనుకున్నప్పటికీ,

వివరాలు 2లో..

# సద్దుల బతుకమ్మ సందడి



సిద్దిపేట జిల్లాలోని పలు గ్రామాల్లో ఏడో రోజే సద్దుల బతుకమ్మ నిర్వహించారు. జిల్లాలోని కొన్ని గ్రామాల్లో ఏడో రోజున సద్దుల బతుకమ్మ ఆడడం ఇక్కడి ఆనవాయితీ. మండల కేంద్రమైన చిన్నకోడూరుతో పాటు మాచాపూర్, అల్లీపూర్, మెట్‌పల్లి, కస్తూరిపల్లి, మందపల్లి, నంగునూరు, మిరుదొడ్డి, సిద్దిపేట, కొండపాక

వివరాలు 2లో..

# త్వరలో కొత్త రేషన్ కార్డులు

## కుటుంబాల విభజన, సభ్యుల మార్పులు, చేర్పులు

## త్వరలో మంత్రివర్గ భేటీలో నిర్ణయం

అమరావతి: అర్హులైన పేదలకు త్వరలో కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు, ఇప్పటికే ఉన్న కార్డుల్లో కుటుంబసభ్యుల మార్పులు, చేర్పులకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. వచ్చే మంత్రివర్గ సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకోనుంది. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వ వంద రోజుల పాలన సందర్భంగా.. కొత్తగా రేషన్ కార్డుల జారీ, పౌర సరఫరాల శాఖలో ఇతర సమస్యల పరిష్కారాన్ని ప్రాధాన్యాంశంగా ఎంచుకుంది. ఆ మేరకు వైకాపా ప్రభుత్వం చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టిన ధాన్యం బకాయిలు రూ.1,674.40 కోట్ల మొత్తాన్ని ఎన్డీయే సర్కారు చెల్లించింది. ఈ ప్రభుత్వం ఏర్పడిన మొదట్లోనే తొలి విడతగా రూ.వెయ్యి కోట్లు, తర్వాత రెండో విడతగా రూ.674.40 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసింది.

వివరాలు 2లో..



# జగన్ పై బుద్దా వెంకన్న ఫైర్


- ప్రజలు అల్లాడుతుంటే జగన్ ఏసీ గదిలో కూర్చున్నారన్న బుద్దా వెంకన్న
- వరద బాధితులను చంద్రబాబు ఆదుకున్న తీరు దేశానికే ఆదర్శమని వ్యాఖ్య
- ప్రజాధనాన్ని దోచుకున్న జగన్ నీతులు చెపుతున్నాడని విమర్శ



వివరాలు 2లో..

# రుణమాఫీ కోసం అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవచ్చు

వ్యవసాయ శాఖ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి



- సాంకేతిక సమస్యలతో కొంత మందికి రుణ మాఫీ కాలేదు
- వ్యవసాయ శాఖ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

రైతు రుణమాఫీ కోసం అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ శాఖ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి కోరారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. సాంకేతిక సమస్యలతో కొంత మంది రైతులకు రుణమాఫీ కాలేదనే విషయాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ గుర్తించిందని తెలిపారు. ఇప్పటికే ఆరు లక్షల

వివరాలు 2లో..

# నటుడు షిండే సూచనను స్వాగతిస్తున్నాం

- ఆలయాల్లో ప్రసాదంతో పాటు మొక్కలు ఇవ్వాలనడంపై సీఎంతో చర్చిస్తాం
- ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్



ఆలయాల్లో ప్రసాదంతో పాటు ఒక మొక్కను కూడా ఇవ్వాలంటూ నటుడు షాయాజీ షిండే చేసిన సూచనను స్వాగతిస్తున్నామని, దీనిపై సీఎం చంద్రబాబుతో చర్చిస్తామని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తెలిపారు. మంగళవారం మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో పవన్‌కల్యాణ్‌ను కలిసిన షిండే తన ఆలోచనలను పంచుకున్నారు.

వివరాలు 2లో..

# తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ కోసం జ్యుడిషియల్ కమిషన్

- సమావేశమైన తెలంగాణ క్యాబినెట్ సబ్ కమిటీ
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సమావేశం
- ఏక సభ్య కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వానికి సిఫారసు చేయాలని నిర్ణయం

వివరాలు 2లో..



# నేడు ఒక భారీ ప్రకటన రానుంది... సిద్ధంగా ఉండండి

- మంత్రి లోకేశ్ తో టాటా సన్స్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ భేటీ
- సోషల్ మీడియాలో స్పందించిన లోకేశ్
- ఈ సమావేశం అద్భుతంగా జరిగిందని వెల్లడి

వివరాలు 2లో..



# కాజీపేట టు దాదర్ 34 స్పెషల్ ఎక్స్ ప్రెస్ రైళ్లు

- డిసెంబర్ 4 నుంచి జనవరి 30 వరకు అందుబాటులో రైళ్లు
- దక్షిణ మధ్య రైల్వే అధికారుల వెల్లడి



పండుగల సందర్భంగా ప్రయాణికుల సౌకర్యార్థం కాజీపేట%-% -దాదర్‌స్టేషన్ల మధ్య 34 స్పెషల్‌ఎక్స్ ప్రెస్‌రైళ్లను నడపనున్నట్టు దక్షిణ మధ్య రైల్వే మంగళవారం తెలిపింది. డిసెంబర్ 4 నుంచి వచ్చే ఏడాది జనవరి 30వ తేదీ వరకు నడుస్తాయని పేర్కొంది. కాజీపేట %-% -దాదర్ ( ప్రతి బుధ, శనివారం) దాదర్ %-% -కాజీపేట ( ప్రతి గురు, ఆదివారం) నడపనున్నట్టు వెల్లడించింది.

వివరాలు 2లో..

# హర్యానాలో కమలం హ్యాట్రిక్ : కాశ్మీర్‌లో కూటమి మ్యాజిక్

- మొదటి పేజి తరువాయి

పుంజుకుంది. రాష్ట్ర అసెంబ్లీలో మొత్తం 90 సీట్లకుగాను అధికార బీజేపీ 48 సీట్లను గెలుచుకుని మూడోసారి పవర్ ను నిలబెట్టుకుంది. జమ్మూకాశ్మీర్ అసెంబ్లీలో 90 సీట్లకుగాను నేషనల్ కాన్ఫరెన్స్ 42, కాంగ్రెస్ 6 సీట్లతో కూటమి అధికారాన్ని చేజిక్కించుకుంది. ఈ కేంద్ర పాలిత ప్రాంతంలో కీలక పార్టీ అయిన పీడీపీ చతికిలపడింది.

చండీగఢ్: హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా మూడోసారి విజయాన్ని దక్కించుకుని బీజేపీ హ్యాట్రిక్ కొట్టింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తారుమారు చేస్తూ.. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారి హ్యాట్రిక్ విజయంతో కమలం పార్టీ సత్తా చాటింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు ఈ నెల 5న ఒకే విడతలో పోలింగ్ జరగగా.. ఎన్నికల సంఘం(ఈసీ) మంగళవారం ఓట్ల లెక్కింపు చేపట్టి, ఫలితాలు ప్రకటించింది. రాష్ట్ర అసెంబ్లీలో 90 సీట్లు ఉండగా బీజేపీ 48 సీట్లతో ఘన విజయం సాధించింది. కాంగ్రెస్ 37 సీట్లకే పరిమితమైపోయింది. ఐఎన్ఎల్డీ 2 సీట్లను, ఇండిపెండెంట్లు 3 సీట్లను గెలుచుకున్నారు. మూడంచెల భద్రత మధ్య మంగళవారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపును ఎన్నికల సంఘం ప్రారంభించింది. మొదట ఎగ్జిట్ పోల్స్ కు అనుగుణంగానే కాంగ్రెస్ ఆధిక్యంలో కొనసాగింది. దీంతో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల్లో జోష్ నెలకొంది. తమ గెలుపు ఖాయమని భావించిన హస్తం పార్టీ క్యాడర్ ముందుగానే సంబరాలు మొదలుపెట్టింది. కానీ కొన్ని రౌండ్ల తర్వాత అనూహ్యంగా బీజేపీ పుంజుకుని ఆధిక్యంలోకి వచ్చింది. ఒక్కో చోట గెలుస్తూ మొత్తం 48 సీట్లను ఖాతాలో వేసుకుని కాంగ్రెస్‌కు షాకిచ్చింది. కాగా, 2014 హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 47 సీట్లు గెలిచి తొలిసారి అధికారంలోకి వచ్చింది. 2019లో 40 సీట్లు మాత్రమే గెలిచినా, మిత్రపక్షం జేజేపీ (10 సీట్లు)తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈ ఎన్నికల్లో బీజేపీ 39.94% ఓట్ షేర్ సాధించగా.. కాంగ్రెస్ కు 39.09% ఓట్లు పడ్డాయి.

### హర్యానాలో ఇదే ఫస్ట్ హ్యాట్రిక్

హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఇప్పటివరకూ ఏ పార్టీ కూడా వరుసగా మూడోసారి అధికారంలోకి రాలేదు. తొలిసారిగా బీజేపీ ఈ ఘనతను సాధించింది. 2014 నుంచి రెండు దఫాలుగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బీజేపీ ఈ సారి గద్దె దిగుతుందని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఎగ్జిట్ పోల్స్ సంస్థలు చెప్పాయి.

### జాట్ ప్రాబల్య ప్రాంతాల్లో బీజేపీ హవా

జాట్ వర్గం ఓటర్లు ఎక్కువగా ఉన్న 33 సీట్లలో బీజేపీ 17 సీట్లను సొంతం చేసుకుంది. కాంగ్రెస్ 14 సీట్లకే పరిమితమైంది. ఎస్సీ ప్రాబల్యం ఉన్న 17 సీట్లలో 9 సీట్లలో బీజేపీ ఆధిక్యం చూపింది. ఈ ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకి దిగిన ఆప్ కనీసం ఖాతా కూడా తెరవలేదు. దీంతోపాటు జేఎన్జేపీ, ఐఎన్ఎల్డీ పార్టీల వోట్ షేర్ బాగా పడిపోవడం తో.. ఆ ఓట్లు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు మళ్లాయి.

# కాజీపేట టు దాదర్ 34 స్పెషల్ ఎక్స్ ప్రెస్ రైళ్లు

- మొదటి పేజి తరువాయి

స్పెషల్ రైళ్లు జమ్మికుంట, పెద్దపల్లి, కరీంనగర్, లింగంపేట్, జగిత్యాల, మెట్‌పల్లి, ఆర్మూర్, నిజామాబాద్, బాసర, ధర్మాబాద్, ఉమ్రి, ముద్‌ఖేడ్, నాందేడ్, పూర్ణ, పర్భణి, సేలు, పర్టూర్, ఔరంగబాద్, లాసూర్, రోటేగావ్, నాగర్‌సోల్, మన్మాడ్, నాసిక్, ఇగట్‌పురి, కళ్యాణి రైల్వే స్టేషన్లలో ఆగుతాయని అధికారులు రైల్వే తెలిపారు.

ధనాపూర్- బెంగళూరు మధ్య స్పెషల్‌ట్రైన్ సర్వీసుల పొడిగింపు పండుగ సీజన్‌లో ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ని ధనాపూర్-ఎస్ఎంవీటీ %-% బెంగళూర్ రూట్ లో నడిచే పలు స్పెషల్ ట్రైన్ సర్వీసులను మరో రెండు నెలలు పొడిగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. ఈనెల 13 నుంచి డిసెంబరు 30 వరకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. 10 స్పెషల్ ట్రైన్స్140 సార్లు ప్రయాణికులను చేరవేస్తాయని తెలిపారు. నిజామాబాద్: అయోధ్య రైలు కోసం తొమ్మిది నెలల కింద రద్దైన కాజీపేట-%-% దాదర్ ట్రైన్ పునరుద్ధరివంచినట్టు నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి తెలిపారు. జిల్లా ప్రజల డిమాండ్‌మేరకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లి ఒప్పించానని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతానికి జనవరి నెలాఖ రు దాకా రైలు సేవలు అందించాలని మంత్రి నిర్ణయించారని దీనిని పర్మినెంట్ చేస్తాయిస్తానన్నారు.

# రుణమాఫీ కోసం అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవచ్చు

- మొదటి పేజి తరువాయి

దరఖాస్తులను పరిష్కరించామని చెప్పారు. రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల లోపు రుణ మాఫీ చేసింది తమ ప్రభుత్వమేనని, దేశంలో ఎక్కడ కూడా ఈ స్థాయిలో రుణమాఫీ జరగలేదని పేర్కొన్నారు.రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ, బీఆర్ఎస్ రుణమాఫీపై విష ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. నల్ల చట్టాలతో 700 మంది రైతులు చనిపోతే బీఆర్ఎస్ నేతలు ఏం చేశారని ప్రశ్నించారు. రైతు భరోసా విషయంలో కాంగ్రెస్ ఎప్పుడు మోసం చేయదని, అర్హులైన రైతులందరికి రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించామన్నారు. దివాలా తీసిన విదేశీ కంపెనీకి బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణిని అప్పగించిందని, ఇప్పుడు దానిని ఎన్ఐసీకి అప్పగించామన్నారు. త్వరలోనే దీనిపై సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోనున్నారని చెప్పారు. ఆర్వోఆర్ చట్టంపై ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే దీనిపై చాలా మంది మేధావులు, రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగుల సలహాలు తీసుకున్నామని వెల్లడించారు.

# మా స్వప్నం స్వర్ణాంధ్ర

మొదటి పేజి తరువాయి

విధ్వంసం గురించి, ప్రస్తుతం రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించాను. ప్రధానమంత్రి ఒకవైపు స్వచ్ఛ భారత్ గురించి మాట్లాడుతుంటే ఆంధ్రప్రదేశ్‌కు మాత్రం గత ప్రభుత్వ నిర్వాకం కారణంగా చెత్త వారసత్వంగా వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 85 లక్షల టన్నుల చెత్త పేరుకుపోయింది. ప్రజలపై చెత్తపన్ను వేసిన గత ప్రభుత్వం చివరకు ఆ చెత్తను కూడా శుభ్రం చేయకుండాపోయింది. మచిలీపట్నం నాలుగు రోడ్ల కూడలిలో పేరుకుపోయిన చెత్త గుట్టను చూసి ఆశ్చర్యపోయాను. తిరుపతిలోనూ 2.50 లక్షల టన్నుల చెత్తపోగైనట్లు అక్కడి అధికారులు చెప్పారు.

పోలవరం తొలి దశకు రూ. 12,500 కోట్లకు ఆమోదం తెలిపి సోమవారం కొంత విడుదల చేసినందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలిపాను. తొలిదశ రెండేళ్లలో పూర్తి చేసేందుకు శ్రీకారం చుట్టాం. అమరావతి నిర్మాణానికి ప్రపంచబ్యాంకు తొలిదశ కింద రూ. 15 వేల కోట్లు ఇస్తామని చెప్పింది. అక్కడ డిసెంబరు నుంచి రహదారులు, భవనాల పనులు ప్రారంభమవుతాయి. నిర్దిష్ట గడువు పెట్టుకొని వాటిని పూర్తిచేస్తాం.

### జగన్ చేసినట్లు నేనూ చేస్తే అర్థం ఉండదు

అమరావతి-అనంతపురం ఎక్స్‌ప్రెస్‌వే జోలికి ప్రస్తుతానికి పోవడంలేదు. గతంలో ఈ రెండు ప్రాంతాల మధ్య మేం ప్రతిపాదించిన రోడ్డును గత ప్రభుత్వం మార్చింది. అయినా దాన్ని చెడగొట్టాలనుకోవడంలేదు. జగన్ చేసినట్లు నేనూ చేస్తే అర్థం ఉండదు. గతంలో మేం కొత్తవలస మండలంలో ప్రతిపాదించిన గిరిజన యూనివర్సిటీని సాలూరుకు తరలించారు. ఇప్పుడు దాన్ని కొత్తవలసకు మారిస్తే మళ్లీ మొదటికొచ్చే ప్రమాదం ఉంది. అందువల్ల మేం సాలూరులోనే కొనసాగించాలని నిర్ణయించాం. మేం ప్రాజెక్టులన్నింటినీ పూర్తిచేయడంపై దృష్టిపెట్టాం తప్పితే వాటిని సమస్యగా మార్చాలనుకోవడంలేదు.

తీరప్రాంతంలో ఉన్న 20 వేల ఎకరాల ఉప్పు భూమిని పరిశ్రమల అవసరాల కోసం ఇవ్వాలని కేంద్ర వాణిజ్యమంత్రి పీయూష్ గోయల్‌ను కోరాం. ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో కలిసి ఒక కమిటీ వేశాం. లెదర్



పాలసీ తీసుకొస్తే డబ్బులిస్తామన్నారు. రాష్ట్రంలో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటుకు కసరత్తు జరుగుతోంది. ఇందుకోసం రామాయపట్నం, మచిలీపట్నం, మూలపాడులను పరిశీలిస్తోంది. అవసరమైతే కృష్ణపట్నం కూడా చూడమని కోరాం. తొలుత మచిలీపట్నం అనుకున్నాం. అయితే అక్కడ లోతట్టు భూములున్నందున సమస్యలు వస్తాయన్నారు. రామాయపట్నం వద్ద స్థలం అడిగారు. దేనికైనా మేం సిద్ధంగా ఉన్నట్లు చెప్పాం. దానివల్ల రూ.85 వేల కోట్ల పెట్టుబడి వస్తుంది. నేషనల్ హైడ్రోపవర్ కార్పొరేషన్ ఏపీ జెన్‌కోతో కలిసి రూ.లక్ష కోట్ల పెట్టుబడితో గ్రీన్ హైడ్రోజన్ కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీనికి వచ్చేనెలలో విశాఖపట్నంలో శంకుస్థాపన జరుగుతుంది.

### విశాఖ ఉక్కు నడవడానికి చాలా డబ్బులు కావాలి

రాష్ట్రంలో జటిలంగా ఉన్న అన్ని సమస్యలనూ పరిష్కరించుకుంటూ వస్తున్నాం. పోలవరం, అమరావతి, భోగాపురం ఎయిర్‌పోర్టుల నిర్మాణాలను గాడిలో పెడుతున్నాం. ఇక మిగిలింది విశాఖస్టీల్ ప్లాంట్ ఒక్కటే. దీనిపై ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, ఉక్కుమంత్రి కుమారస్వామిలతో చర్చించాం. దీని పునరుద్ధరణకు ఉన్న వివిధ ప్రత్యామ్నాయమార్గాలపై సమాలోచనలు జరిపాం. గత కొన్నేళ్లపాటు దానిపై శ్రద్ధ పెట్టకుండా ఖాయిలా పడే స్థితికి తీసుకొచ్చారు. ఇప్పుడు రూ. 1,400 కోట్ల నిధులు ఇచ్చి ఒక ఫర్నేస్ పనిచేసేలా చూశారు. బీఏఎఫ్ఆర్‌కు వెళ్లే సమయంలో కేంద్ర ప్రభుత్వం ఆ డబ్బులు ఇవ్వడం వల్ల బ్యాంకులు కొంత వేచి చూస్తున్నాయి. ఈ సంస్థను పూర్తిగా పునరుద్ధరించడానికి కసరత్తు చేస్తున్నారు. ఇబ్బందులను అధిగమించి శాశ్వత పరిష్కారం కనుగొనే అంశంపై చర్చిస్తున్నాం. ఇది తెలుగుజాతి ఆత్మగౌరవం, మనోభావాలకు సంబంధించిన విషయం. కానీ ఇన్నాళ్లు దీన్ని సక్రమంగా నడవకుండా చేశారు. ఇందులో ఎవరి భాగస్వామ్యం ఎంతుందన్న సమాచారం నా దగ్గర లేదు. పరిపాలనాపరమైన లోపాలు, సమయం కాని సమయంలో కొన్ని తప్పు నిర్ణయాలు తీసుకోవడంవల్ల అంతిమంగా ప్రాజెక్టు ఇబ్బందుల్లో పడింది. ఇప్పుడు దాన్ని ట్రాక్‌లో పెట్టే అంశంపై సీరియస్‌గా ఆలోచిస్తున్నాం. ప్రస్తుతానికి పెట్టుబడుల ఉపసంహరణ ఆగినా, ఆ పరిశ్రమ నడవడానికి చాలా డబ్బులు కావాలి. సెయిల్‌లో విలీనం చేయాలన్నది ఒక ప్రత్యామ్నాయం. అందుకు సెయిల్, కేంద్ర ప్రభుత్వం అంగీకరించాలి. ఎన్ఎండీసీకి భూములు ఇచ్చి కొంత డబ్బు తీసుకున్నా అది తాత్కాలిక పరిష్కారంగా మిగులుతుంది తప్పితే శాశ్వత పరిష్కారం లభించదు. ఆ డబ్బులు చాలవు. సమగ్రంగా ప్యాకేజీ కింద ఆలోచిస్తే తప్ప పునరుద్ధరించడం సాధ్యంకాదు. ముడి సరకు లేకపోవడం కూడా సమస్యగా ఉంది. ప్రైవేటీకరించకుండా

దాన్ని కాపాడుకొనే ప్రత్యామ్నాయ మార్గాలన్నింటి గురించి ఆలోచిస్తున్నాం. సెయిల్‌కు ఇనుప ఖనిజం గనులు ఇవ్వడం వల్ల వారు ఎక్కడికక్కడ తవ్వుతుండటం వల్ల ముడిసరకు ఖర్చు తగ్గుతోంది. ఆ సౌకర్యం ఆర్ఐఎన్ఎల్‌కు ఇవ్వాలని కోరుతున్నాం.అది వస్తే సెయిల్ తరహాలో పనిచేయడానికి వీలుంటుంది. దీనికితోడు యాజమాన్యం కూడా సక్రమంగా పనిచేయాలి. పరిష్కారమార్గం లేకుండా చేస్తే ప్రయోజనం ఉండదు. కేంద్ర ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకున్న తర్వాత దీనిపై శ్వేతపత్రం విడుదల చేస్తాం. దీనికి కేంద్ర సహకారం కావాలి కాబట్టే రెండు మూడు దఫాలుగా దానిపై చర్చిస్తున్నాం. ఇదొక్కటే మాముందున్న జటిలమైన సమస్య. ఒకవైపు గత వైకాపా ప్రభుత్వం చేసినా అరాచకాలను సరిదిద్దుతూనే వ్యవస్థలను ముందుకు తీసుకెళ్లాల్సిన గురుతర బాధ్యత మామీద ఉంది. జల్‌జీవన్ మిషన్ పథకం కింద యూపీ రూ.లక్ష కోట్లు వాడుకుంది. మన దగ్గర కూడా రూ.60 వేల కోట్లు ఉపయోగించుకొని అన్ని ఇళ్లకూ తాగునీరు ఇవ్వాల్సి ఉంది" అని చంద్రబాబు వివరించారు.

# జగన్ పై బుద్దా వెంకన్న ఫైర్

ముఖ్యమంత్రి చంద్రబాబు వల్లే విజ యవాడ ప్రజలు వరదల వల్ల బయటపడ్డారని టీడీపీ నేత బుద్దా వెంకన్న అన్నారు. విపత్తు సమయంలో చంద్రబాబు ప్రతి ఇంటికి మంచినీరు, ఆహారం అందించారని చెప్పారు. చంద్రబాబు ప్రజలను ఆదుకున్న తీరు దేశానికే ఆదర్శమని అన్నారు. ప్రభుత్వానికి వస్తున్న ప్రజల ఆదరాభిమానాలను చూసి వైసీపీ నేతలు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. వరదలను అడ్డం పెట్టుకుని దోపిడీ చేశారంటున్నారని దుయ్యబట్టారు. వరదల్లో అవినీతి జరిగిందనే విషయంపై బహిరంగ చర్చకు రావాలని బుద్దా వెంకన్న డిమాండ్ చేశారు. వరదల్లో ప్రజలు అల్లాడుతుంటే... ఏసీ గదిలో కూర్చున్న వ్యక్తి జగన్ అని ఎద్దేవా చేశారు. ఏనాడైనా బురదలో తిరిగి ప్రజలను కలిసిన చరిత్ర జగన్ కి ఉందా? అని బుద్దా వెంకన్న ప్రశ్నించారు. ప్రజాధనాన్ని దోచుకున్న జగన్ కూడా నీతులు చెపుతున్నారని విమర్శించారు. వైసీపీని ప్రజలు 11 స్థానాలకు పరిమితం చేశారని... పద్ధతి మార్చుకోకుండా కుట్రలను కొనసాగిస్తే వచ్చే ఎన్నికల్లో ఒక్క సీటు కూడా రాదని జోస్యం చెప్పారు.

# నేడు ఒక భారీ ప్రకటన రానుంది... సిద్ధంగా ఉండండి

ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర ట్వీట్ చేశారు. టాటా సన్స్ సంస్థ బోర్డు చైర్మన్ నటరాజన్ చంద్రశేఖర్ తో అద్భుతమైన సమావేశం జరిగిందని వెల్లడించారు. దీనికి సంబంధించి రేపు ఒక భారీ ప్రకటన వెలువడనుంది... సిద్ధంగా ఉండండి అంటూ లోకేశ్ తన ట్వీట్ లో పేర్కొన్నారు. ఈ మేరకు టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ తో కలిసున్న ఫొటోను కూడా పంచుకున్నారు. లోకేశ్ ట్వీట్ చూస్తుంటే... రాష్ట్రానికి ఒక భారీ పరిశ్రమ వచ్చే అవకాశాలున్నట్టు అర్థమవుతోంది.

# తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ కోసం జ్యుడిషియల్ కమిషన్

ఎస్సీ వర్గీకరణ కోసం ఏర్పాటైన తెలంగాణ క్యాబినెట్ సబ్ కమిటీ తాజాగా ప్రభుత్వానికి కీలక సిఫారసు చేయాలని నిర్ణయించింది. ఎస్సీ రిజర్వ్ డ్ కులాలను వర్గీకరించడంపై అధ్యయనం చేసేందుకు ఏక సభ్య జ్యుడిషియల్ కమిషన్ ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర క్యాబినెట్ కు సూచించనుంది. రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన నేడు క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, సీఎస్ శాంతి కుమారి, అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై ఈ సబ్ కమిటీ ఇప్పటికే మూడు పర్యాయాలు సమావేశమైంది. 2011 జన గణన డేటాను ఉపయోగించుకుని ఎస్సీ వర్గీకరణ చేయాలని ఈ సబ్ కమిటీ తీర్మానించింది. ఈ క్రమంలో, సుప్రీంకోర్టు లేదా, హైకోర్టు రిటైర్డ్ జడ్జితో ఏక సభ్య జ్యుడిషియల్ కమిషన్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచించాలని నేటి సమావేశంలో ఈ కమిటీ నిర్ణయం తీసుకుంది. ఎస్సీ కులాల్లో అంతర్గతంగా వెనుకబడి ఉన్న కులాలు ఏవో గుర్తించేందుకు ఈ కమిషన్ తో అధ్యయనం చేయించాలని భావిస్తోంది.

# సద్దుల బతుకమ్మ సందడి

- మొదటి పేజి తరువాయి

మండలాల్లోలని పలు గ్రామాల్లో మంగళవారం సద్దుల బతుకమ్మ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అందంగా తయారు చేసిన బతుకమ్మలను గ్రామాల్లోని పలు కూడళ్లలో పెట్టి ఆట, పాటలతో అలరించారు. చిన్నకోడూరు లో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో ఎమ్మెల్యే హరీశ్‌రావు సతీమణి శ్రీనిత పాల్గొన్నారు. అనంతరం చెరువుల్లో వాటిని నిమజ్జనం చేశారు.

# అక్టోబర్ నెలాఖరులో అసెంబ్లీ!..

- మొదటి పేజి తరువాయి

గైడ్‌లైన్స్‌పై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకున్నాక ఇస్తే బాగుంటుందనే అభిప్రాయానికి వచ్చినట్టు తెలుస్తున్నది. అలాగే వరద నష్టంపై కేంద్రం నుంచి ఆశించిన మేర సాయం రాకపోవడంపై కేంద్ర ప్రభుత్వ తీరును ఎండగడుతూ అసెంబ్లీలో చర్చ చేపట్టాలని సర్కార్ భావిస్తున్నట్టు సమాచారం. ఫోర్త్ సిటీ ఏర్పాటుపైనా చర్చించనున్నట్టు తెలిసింది.

# నటుడు షిండే సూచనను స్వాగతిస్తున్నాం

- మొదటి పేజి తరువాయి

'మనిషి మనుగడ ప్రకృతితో ముడిపడి ఉంది. ప్రపంచంలో ఏ మత ధర్మమైనా ప్రకృతిని సంరక్షించుకుంటేనే భవిష్యత్తు అని బోధిస్తున్నాయి. రాబోయే తరాలకు చిన్నతనం నుంచే మొక్కల విశిష్టతను వివరించాలి. దీని కోసం ఆలయాలకు వచ్చే భక్తులకు ప్రసాదంతో పాటు మొక్కలను ఇవ్వాలి. ఆధ్యాత్మికతకు పర్యావరణశక్తి కలిస్తే భావితరాలకు మేలు జరుగుతుంది. ఇప్పటికే మహారాష్ట్రలోని మూడు ప్రముఖ ఆలయాల్లో వృక్ష ప్రసాద్ యోజన కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు' అని షిండే పవన్‌కు వివరించారు.

# త్వరలో కొత్త రేషన్ కార్డులు

- మొదటి పేజి తరువాయి

### రేషన్ వాహనాలపై త్వరలో నిర్ణయం

వాహనాల ద్వారా రేషన్ సరకుల పంపిణీపై ప్రభుత్వం త్వరలో కీలక నిర్ణయం తీసుకోనుంది. మంత్రివర్గ సమావేశంలో దీనిపై చర్చించనున్నారు. 6 వేల రేషన్ డీలర్ల ఖాళీలను భర్తీ చేయడంతో పాటు కొత్తగా 4 వేలకు పైగా దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. నెలవారీ ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.10 వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ.12 వేలకు మించితే, ఆ కుటుంబాలు రేషన్ కార్డుకు అర్హులు కావని గత ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో అంగన్‌వాడీ కార్యకర్తలు, పొరుగు సేవల ఉద్యోగుల కార్డులు రద్దయ్యాయి. వారి కుటుంబాలు ప్రభుత్వ పథకాలకు దూరమయ్యాయి. తమకు వచ్చేదే తక్కువ జీతమని, రేషన్ కార్డుల తొలగింపు వల్ల నష్టపోతున్నామని వారంతా ఆవేదనతో ఉన్నారు. ఈ ప్రభుత్వం కుటుంబ ఆదాయ పరిమితిని పెంచి, కొత్తగా కార్డులు జారీ చేయాలని వారు కోరుతున్నారు.

## బెస్ట్ అవైలబుల్ సీటుకు దరఖాస్తు ఆహ్వానం.

- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 08, 2024–25 విద్యా సంవత్సరం నకు గాను బెస్ట్ అవైలబుల్ పథకం ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మాత్రమే చెందిన అర్హులైన 06,07,08,09 వ తరగతి గిరిజన విద్యార్థిని, విద్యార్థులను నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి దరఖాస్తులకు విద్యార్థుల యొక్క కులం, నివాసం, ధ్రువీకరణ మరియు తల్లిదండ్రుల ఆదాయం (మీ సేవ ద్వారా జారీ అయిన) ధ్రువీకరణ పత్రములు జతపరిచి ఈనెల 20వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు ఉప సంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ, ఐటిడిఏ భద్రాచలం కార్యాలయం నందు సమర్పించాలని ఆయన అన్నారు. మొత్తం 38 ఖాళీ అయిన సీట్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని, 06 వ తరగతిలో– 21, 07 వ తరగతిలో– 07, 8 వ తరగతిలో– 08, 9 వ తరగతిలో– 02 సీట్లు ఖాళీగా ఉన్నవని అన్నారు. ఇట్టి ప్రవేశములకు ఎంపిక లాటరీ పద్ధతిలో ఈనెల 22వ తేదీ నాడు ప్రాజెక్టు అధికారి, ఐటీడీఏ భద్రాచలం కార్యాలయం నందు ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన తెలుపుతూ మరిన్ని వివరములకు ఉపసంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ, ఐటీడీఏ భద్రాచలం కార్యాలయం నందు కార్యాలయం పని వేళలు నందు సంప్రదించాలని ఆయన అన్నారు.

## జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ గా లకావత్. వెంకటేశ్వర్లు.

- దిశ, ఆత్మకమిటి ,ప్రజా సేవల తీరుకు వరించిన పదవి.
- ప్రోత్సహించిన ఎమ్మెల్యే తెల్లం, మంత్రులు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 08, భద్రాచలం అక్టోబర్ 8 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విజిలెన్స్ కమిటి మెంబర్ భద్రాచల నికి చెందిన లకావత్ వెంకటేశ్వర్లు ను జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ నియమించారు. దిశ ఆత్మ కమిటీ , ప్రజా సేవలో ,పార్టీలో కష్టపడి పనిచేసిన లకావత్ వెంకటేశ్వర్లు ( ఎల్ వి) పని చేయటంవలనే ఆయన పనితీరుకు గుర్తింపుగా జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ నియమించాలని జిల్లా కలెక్టర్ కు భద్రాచలం శాసనసభ్యులు డా తెల్లం వెంకట్రావు సిఫార్సు చేశారు . కష్టపడి పని చేసే వారికి తగిన గుర్తింపు లభిస్తుందటం లో లకావత్ వెంకటేశ్వర్లు ఉదాహరణ . తల్లి దండ్రులది వ్యవసాయ కుటుంబ నేపథ్యం ,మొదటి విద్యార్థి ఉద్యమాలు, సేవా కార్యక్రమాలు నుంచి రాజకీయాల వైపు అతని అడుగులు పడ్డాయి. సీనియర్ నాయకులను అనుసరించి పలు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రభుత్వ పథకాల పై పేదలకు, మధ్యతరగతి ప్రజలకు వివరిస్తూ,వారు ఆ పథకాలను లబ్ధి పొందేలా లకావత్ వెంకటేశ్వర్లు( ఎల్.వి) అవగాహన కల్పించేవారు. చేస్తు ముందో వరసం తో ఉండెవారు. ఎంఏ బీఈడీ చదువు పూర్తి చేసిన, ఉద్యోగ అవకాశాలు రాకపోవడంతో రాజకీయాల్లో చేరి అతి తక్కువ కాలంలోనే ప్రజలు, ఎమ్మెల్యే , మంత్రుల మన్ననలు పొందారు . అందులో భాగంగానే ఎమ్మెల్యే డా తెల్లం వెంకట్రావు లకావత్ వెంకటేశ్వర్లు పనితీరును గుర్తించి న జిల్లా కలెక్టర్ జిల్లా విజిలెన్స్ కమిటీ నెంబర్ గా నియమించాలని సిఫార్సు చేయటం అతని పనితీరుకు అద్దం పడుతుంది. భద్రాచలం పట్టణంలో ఎల్.వి అంటే తెలియని వ్యక్తి లేరంటే అతిశయోక్తి కాదు.

ఇంతటి బాధ్యతను నాపై పెట్టిన ఎమ్మెల్యే ,మంత్రుల నమ్మకాన్ని నిలబెడతాను బీ లకావత్ నాకు జిల్లా విజిలెన్స్ కమిటీలో నెంబర్ గా నియమించాలని జిల్లా కలెక్టర్ కి సూచించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. సమస్య అంటూ తన వద్దకు వచ్చిన బడుగు, బలహీన వారికి విలువైన సలహాలు, సూచనలు అందిస్తానని, ప్రభుత్వం చేపట్టే పలు సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్తాను. రాజకీయాలతో పాటు ప్రజా సేవను మరవనని ఆయన తెలిపారు. విద్యావంతుడు అతి చిన్న వయసులోనే అనేక సమస్యలపై ప్రజలతో మమేకంగా ఉంటారు తన సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లు ఎదురుకొని మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతున్న లకావత్ వెంకటేశ్వర్లు నేటి యువతకు ఆదర్శమని చెప్పవచ్చు.

# ఉచిత ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినికి మంత్రి పొంగులేటి అభినందన

సికె న్యూస్ ప్రతినిధి,కూసుమంచి : ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్ ప్రాంతానికి చెందిన చిట్యాల లక్ష్మి అనే యువతికి ఆదిలాబాద్ జిల్లాలోని రిమ్స్ మెడికల్ కాలేజీలో ఉచిత ఎంబీబీఎస్ సీటు లభించింది. ఈ నేపథ్యంలో ఆ విద్యార్థినిని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో అభినందించి సత్కరించారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన తను చదువు పై మక్కువతో బాగా చదివి ఎంబీబీఎస్ సీటు సాధించడం గొప్ప విషయం అన్నారు. భవిష్యత్తులో లక్ష్మి ఇంకా అనేక ఉన్నత శిఖరాలను అధిగమించాలని మంత్రి పొంగులేటి ఆకాంక్షించారు.



## మత్స్యకారుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం.




- ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



సి కే న్యూస్ (సంపత్) అక్టోబర్ 08:మత్స్యకారులను ఆర్థికంగా అభివృద్ధి పథం లో ముందుకు తీసుకొని వెళ్లడమే ప్రభుత్వ ధ్యేయమని, తెలంగాణ రాష్ట్రప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.మంగళవారం రోజు యాదగిరిగుట్ట మండలంలో లోని గౌరాయ పల్లి గ్రామం లో చేపల చెరువులో 30,000 చేప పిల్లలను జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జండగే తో కలిసి చెరువులో వదిలారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..100శాతం సబ్సిడీతో చేప పిల్లలను చెరువులలో వదలడం వల్ల మత్స్యకారులకు, ముదిరాజులకు ఆర్థికంగా ఎదగడానికి వీలుంటుందని అన్నారు. మత్స్య కారులకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తుందన్నారు.చెరువులలో సమృద్ధిగా నీరు ఉన్నందున చేప పిల్లలు పెంచడానికి ప్రభుత్వం సహాయం అందిస్తుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..గోదావరి నుండి నీళ్లు విడుదల కావడంతో మత్య కారులు అందరు అభివృద్ధి పథం లో ముందుకు వెళ్లాలని అన్నారు.మత్స్యకారులకు ప్రభుత్వం అండగా నిలిచిందని అన్నారు.మత్స్యకారుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడం కోసం చేపల ఉత్పత్తిని పెంచడం జరుగుతుందన్నారు.మహిళలు ఆర్థికంగా ముందుకు వెళ్ళడానికి మహిళా శక్తి స్కీమ్ ద్వారా జిల్లాలో కొత్తగా మహిళా సంఘాలు ఏర్పాటు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి రాజారామ్,మత్స్య సహకార సంఘ జిల్లాఅధ్యక్షులు సంజయ్ ఉపాధ్యక్షులు,డైరెక్టర్లు కృష్ణ, ఝాన్సీ రవిశంకర్ సతీష్,శంకరయ్య కుమార్ నరసింహ,మత్స్యకారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..



## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాల్సిందే

- కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ నరేష్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), అక్టోబర్ 08, గణేష్ టెంపుల్ గల్లీలో హెచ్. డి. ఎఫ్. సి ,ఎస్.బి.ఐ సెంట్రల్ బ్యాంక్, హాస్పిటల్స్ కి వచ్చే వాహనదారులు రోడ్డుపై వాహనాలను పార్క్ చేసి ప్రజలకు,ట్రాఫిక్ కు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ వెంటనే అక్కడికి చేరుకొని ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి సారించారు. బ్యాంకు మేనేజర్స్ కి ప్రత్యక్షంగా వెళ్లి కౌన్సిలింగ్ నిర్వహించారు. రోడ్డుపై ఎవరు పార్కింగ్ చేయకుండా చూసుకోవాలని బ్యాంకు మేనేజర్లకు సూచించారు.గణేష్ టెంపుల్ గల్లీలో ప్రజలకు ఇబ్బంది కలిగేటట్టు ఎవరైనా వాహనాలు పార్కింగ్ చేస్తే చట్టపైనమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గుడివాడ రామ లక్ష్మణ కుటుంబాన్ని పరామర్శించిన : వనమా రాఘవేందర్

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 08,కొత్తగూడెం పట్టణం రామా టాకీస్ ఏరియాకి చెందిన సీనియర్ నాయకులు గుడివాడ రామ్ లక్ష్మణ్ ఇటీ మరణించారన్న విషయం తెలిసిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్ర గుడివాడ రామలక్ష్మ స్వగృహానికి వెళ్లి రామ లక్షణ్ కుటుంబ సభ్యులను పరమర్శించి, వారికి మనోధైర్యాన్ని కలగజేసి, తమ ప్రగాఢ సంతాపాన్ని , సానుభూతిని తెలియజేశారు.



వనమా రాఘవ వెంట కౌన్సిలర్లు వేముల ప్రసాద్, అంబుల వేణు, కో ఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాజీ ఉర్దూ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తలుగు అశోక్, నిజాం, ఎస్కే హమీద్, పిల్లి కుమార్, బొందుగల శ్రీధర్, బొమ్మిడి రమాకాంత్, నరేందర్, హైమత్ తదితరులు పాల్గొన్నారు.

## యువత మేలుకో..జాబ్ పట్టుకో..


- నర్సింహులపేట పోలీస్ ల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా కు రెండు బస్సులు..

సికె న్యూస్ ప్రతినిధి: మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాం నాథ్ కేకన్ ఐపీఎస్, గారి ఆధ్వర్యంలో రేపు జిల్లా కేంద్రంలోని ఎబి ఫంక్షన్ హాల్ లో నిర్వహించ తలపెట్టిన మెగా జాబ్ మేళా కు వెళ్ళే నర్సింహులపేట మండల నిరుద్యోగ యువతీ,యువకుల ప్రయాణం కోసం రెండు బస్సులను ఏర్పాటు చేసినట్టు ఎస్ఐ సురేష్ పేర్కొన్నారు..




- బయోడేటా ను స్కాన్ చేయనప్పటికి నిరుద్యోగ యువత సంబంధిత సర్టిఫికెట్స్ నేరుగా తెచ్చిన కూడా ఈ మెగా జాబ్ లో పాల్గొనవచ్చు...
- జాబ్ మేళా లో పాల్గొనే యువతి యువకులకు మహబూబాబాద్ లో అక్కడే బోజన సదుపాయాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు..
- జాబ్ మేళా కు సంబంధించిన పూర్తి వివరాలకు పోలీస్ స్టేషన్ లో రేపు ఉదయం 7 గంటల వరకు సంప్రదించాలని ఆయన కోరారు..
- బస్సులు 8 గంటలకు నర్సింహుల పేట పోలీస్ స్టేషన్ నుంచి బయలుదేరనున్నట్టు ఎస్ ఐ తెలిపారు..


## యాదగిరిగుట్ట దేవి శరన్న వరాత్రి ఉత్స వాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



సికే న్యూస్ యాదగిరిగుట్ట (మధు ) అక్టోబర్ 8 యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని శ్రీ దుర్గా భవాని అమ్మవారి ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత మహేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఆలయ నిర్వహకులు ఆమెను సన్మానించారు. అమ్మ వా రి దీవెనలతో ఆలేరు నియోజక వర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

## పుణ్యక్షేత్రాలు దర్శించుకున్న.

వలిగొండ మండలం మాజీ జడ్పీటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి.



సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 8.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల%శీ% మాజీ జడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి పుణ్యక్షేత్రాలు పూరిజగన్నాథ దేవాలయం. కాశి దేవాలయం అయోధ్య రామ మందిరం అలహాబాద్ లో త్రివేణి సంగమం పుణ్యక్షేత్రాలల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి దైవదర్శనం చేసుకున్నారు . .

బోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి వలిగొండ మండల కేంద్రంలో శాలువాతో సన్మానం చేసి లడ్డు ప్రసాదం అందజేసినారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి. అరూరు గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ .బత్తిని సహదేవు. తుమ్మల శ్రీనివాస్. . పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన వర్కుడపెల్లి కాంగ్రెస్ నాయకులు.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 8.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పెల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు . బోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని. వర్కట్పల్లి గ్రామశాఖ నుంచి మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ అభివృద్ధి గురించి చర్చించి గ్రామంలోని లైట్లు లేని సందర్భంగా సారుకు వివరించినారు వెంటనే 30 లైట్లు సాంక్షన్ చేయడం జరిగింది . అలాగే కాల్వకింది బాటకు మట్టి మరమ్మత్తులు త్వరలో చేపడతానని మాట ఇవ్వడం త్వరలోనే గ్రామానికి వొచ్చి పలు అభివృద్ధి పనులను మొదలు పెడుతానాని కాంగ్రెస్ నాయకులకు చెప్పినారు,.ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు మాడుగుల గిరిబాబు, మండల యూత్ ప్రధాన కార్యదర్శి బంగారి మహిపాల్ వర్కట్ పల్లి గ్రామశాఖ పాల్గొన్నారు.



# స్వగ్రామంలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి

**సీ కే న్యూస్ ప్రతినిధి (సైదులు) వైరా, సెప్టెంబర్ 08.** వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో పర్యటించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క . తన స్వగ్రామం లోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో ఐదు కోట్ల నిధులతో చేపడుతున్న పలు నిర్మాణ అభివృద్ధి పనులను పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, తదితరులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.



## యాదాద్రి లో స్వామివారికి నిత్య పూజలు. స్వామివారి నిత్య రాబడి. రూ.16.87 లక్షలు.



**సికే న్యూస్ ,యాదగిరిగుట్ట (మధు ) అక్టోబర్ 8** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి యాదాద్రి క్షేత్రంలో ఆలయంలో జరిగిన నిత్య పూజల్లో భక్తులు పాల్గొని స్వామివారినిదర్శించుకున్నారు. మంగళవారం తెల్లవారుజామున ఆలయంలో సుప్రభాత సేవతో పూజలు ప్రారంభించిన ఆలయ అర్చకులు. అభిషేకం అర్చన అనంతరం భక్తులకు సర్వదర్శనాలు కల్పించారు. స్వామివారి దర్శనం తో పాటు ఆలయంలో జరిగే సువర్ణ పుష్పార్చన , ప్రకార మండపంలో సుదర్శన నరసింహ హెూమం, వేద ఆశీర్వచనంలో భక్తులు పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు.సాయంత్రం జరిగే స్వామి అమ్మవార్ల వెండి జోడు సేవలను ఊరేగించారు. కొండ కింద సత్యనారాయణ స్వామి వ్రత పూజలలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కొండపైన పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి వారిని భక్తులు దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి అనుబంధ ఆలయమైన పాతగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారిని భక్తులు దర్శించుకొని మ్రొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి నిత్య రాబడి లో భాగంగా మంగళవారం రోజున, ఆదాయం రూ.16,87,314, వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కాందూరి శ్రీనివాసచార్యులు, మంగళగిరి నరసింహమూర్తి, కిరణ్ కుమార్ చార్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి దసరా కానుకగా చీరలు పంపిణీ చేసిన .

జిల్లా నాయకులు ఐటిపాముల రవీందర్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 8.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో .

జిల్లా నాయకులు ఐటి పాముల రవీందర్ దంపతులు వారి నివాసంలో గ్రామపంచాయతీ సిబ్బంది కి దసరా కానుకగా చీరలు పంపిణీ చేసినారు.

గ్రామపంచాయతీ సిబ్బంది సంతోషం వ్యక్తపరుస్తూ . ఐటీపాముల రవీందర్ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు.

## ధర్మసాగర్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , గ్రంథాలయంను హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తనిఖీ చేశారు.





**సీకే న్యూస్ అక్టోబర్ 8 హనుమకొండ జిల్లా ప్రతినిధి కమలాకర్ :** ధర్మసాగర్ మండలంలోని స్థానిక ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసిన హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ,డి ఎం హెచ్ ఓ., ఆసుపత్రిని ప్రతిగధిని ఇమ్యునైజేషన్ ఎమర్జెన్సీ రూమ్ను, ఇంజక్షన్ ఇచ్చే గదిని, మెడికల్ గదిని తనిఖీ చేశారు. అన్ని ప్రోగ్రాం కి సంబంధించిన నేషనల్ ప్రోగ్రాం రికార్డులన్నీ తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మెడికల్ ఆఫీసర్ గోపీనాథ్ పాల్గొన్నారు తదనంతరం ధర్మసాగర్ లోని గ్రంథాలయాన్ని సందర్శించి తనిఖీ చేశారు.

## కాట శౌరి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కుంభం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 8.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మండల కేంద్రంలో కాట షిరిడి అనారోగ్యం వలన అకస్మాత్తుగా చనిపోవడం జరిగింది ఆ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి కుటుంబాన్ని ఓదార్చి పరామర్శించినారు.

వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కనుకల కిష్టయ్య. యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి. మండల నాయకులు ఇన్నయ్య .తుమ్మల శ్రీనివాస్ .విన్సెంట్ నర్సాయిగూడెం గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## స్నేహ యూత్ సభ్యులకు సౌండ్ బాక్స్ లు ఇప్పించిన. దాత మాజీ ఎంపీటీసీ మొగిలిపాక శ్రీలత రమేష్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 8.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని .మొగిలిపాక గ్రామంలో ఎస్సీ కాలనీలో స్నేహ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల భాగంగా యువజన నాయకుడు మాజీ ఎం.పి.టి.సి. శ్రీలత రమేష్ అడగ్గానే ప్రతి సంవత్సరం తన వంతు సాయం చేస్తూ ఈ సంవత్సరం కూడా మాకు తన వంతు సహాయంగా “”సౌండ్ బాక్సులు”” ఇప్పించడం జరిగింది.ఇందుకు గాను స్నేహ యూత్ తరపున మరియు ఎస్సీ కాలనీ తరపున వారి కుటుంబ సభ్యులకు దుర్గా దేవి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో స్నేహ యూత్ సభ్యులు పాల్గొన్నారు

# ఈ దుర్గంధమైన వాసన నుండి మా గ్రామానికి విముక్తి కలిగించండి

- పార్టీలకు అతీతంగా సోలిపూర్ గ్రామం నుండి డంపింగ్ యార్డ్ తీసివేయాలని గ్రామ ప్రజల వినతి
- షాద్ నగర్ మున్సిపల్ కమీషనర్ కు వినతి పత్రం సమర్పణ



**సి కే న్యూస్ షాద్ నగర్ : అక్టోబర్ 8:** షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలంలో గల సోలిపూర్ గ్రామ శివారులోని డంపింగ్ యార్డ్ వల్ల వచ్చు దుర్గంధమైన వాసన దోమలు క్రిమి కీటకాల వల్ల మా గ్రామంలో ప్రజలు అనారోగ్య పాలు కావడం జరుగుతుందనీ అక్కడినుండి డంపింగ్ యార్డ్ తరలించాలని గ్రామ ప్రజలు మున్సిపల్ కమిషనర్ వెంకన్నకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. గ్రామ ప్రజలు మాట్లాడుతూ మేము షాద్ నగర్ మున్సిపాలిటీలోని 5వ వార్డు సోలిపూర్ గ్రామ ప్రజలము. మా గ్రామంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ నుండి గత కొంతకాలంగా విపరీతమైన దుర్వాస రావడం జరుగుతుంది. తద్వార చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. డంపింగ్ యార్డ్ ద్వారా మా వార్డులో ఈగలు, దోమల బెడద విరీతంగా పెరిగి చిన్నపిల్లలు చాలామంది సీజనల్ వ్యాదులబారిన పడుతున్నారు. ఈ మధ్య కాలంలో డంపింగ్ యార్డ్ లోని అనేక వ్యర్థాల కారణంగా కుక్కలు కూడా అంతుచిక్కని వ్యాదుల బారినపడి మరణించిన సంగతి అందరికి తెలిసినదే. ప్రస్తుతం దసరా పండుగ సందర్భంగా ఊరి ఆడపడుచులను మరియు బందూవులను ఇంటికి రమ్మని పిలువకపోగా, మా గ్రామ ప్రజలమే ఊరి వదలి ఇతర ప్రాంతాలకు తరలివెళ్ళే దుస్థితి వచ్చినది. రాత్రి పగలు తేడా లేకుండా 24 గంటలు మా గ్రామంలోనికి తీవ్ర దుర్వాస వస్తున్నది. డంపింగ్ యార్డ్ లో అనేక ఆసుపత్రి (కెమికల్) వ్యర్థాలు మరియు ఇతర వ్యర్థాలు కలిసి వర్షపు నీటిలో భూమిలో ఇంకిపోయి భూగర్జ జలాలు కలుషితం అవుతున్నది. మా గ్రామంలోని బోరు మోటారు ద్వారా వచ్చిన నీటిని పట్టగా మరుసటి రోజువరకు అట్టి నీటిపై తెల్లని పొర ఏర్పడుతున్నది. మా గ్రామంలో నుండి వీలైనంత తొందరగా డంపింగ్ యార్డ్ ను పూర్తిగా తొలగించగలరు. మా గ్రామానికి ఒకవైపు డంపింగ్ యార్డ్ మరోవైపు డ్రైనేజీ మురుగు నీటి ప్రవాహం ఉండి మా గ్రామం పూర్తిగా కాలుష్య కోరల్లో చిక్కుకుపోయి మా గ్రామ ప్రజలందరము పీల్చుకోవడానికి స్వచ్చమైన గాలి దొరక్కా ఉక్కిరిబిక్కిరవుతున్నాము.

కావున డంపింగ్ యార్డ్ నుండి వచ్చే దుర్వాసను అరికట్టే విధంగా తగు చర్యలు తీసుకొని మా గ్రామ ప్రజలను కాపాడగలరని, నేటి బాలలే రేపటి పౌరులు కనుక అట్టి మా గ్రామ బాలలపై కాలుష్య ప్రభావం చూపకుండా మా గ్రామం చుట్టూ ఏర్పడిన కాలుష్యపై తక్షణమే నివారణ చర్యలు తీసుకోగలరని, మా గ్రామం నుండి డంపింగ్ యార్డ్ ను పూర్తిగా తొలగించగలరని మా గ్రామ ప్రజలందరము కోరుచున్నాము.

## అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత



**వేములపల్లి అక్టోబర్ 8 ( సీకే న్యూస్ ):-** వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామానికి చెందిన అంబేద్కర్ యూత్ సభ్యుడు వల్లపు దాసు వంశీ గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మంగళవారం అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో వంశీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులకు 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వంశీ మృతి కుటుంబానికి తీరని లోటు అని అన్నారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు రేమడాల సతీష్, ప్రధాన కార్యదర్శి వల్ల మల్ల పరమేష్, జేరిపోతుల తిరుమలేష్, కమిటీ సభ్యులు రెమడాల ప్రవీణ్, శ్రీను, రాజు, మిన్నయ్య, సైదులు, వెంకటేష్, స్టాలిన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి..



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 8.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని దేవి దుర్గామాత కు ప్రత్యేక పూజలు నిర్వహించిన్నా ఎమ్మెల్యే.

ముందుగా ఎమ్మెల్యేనీ మండల నాయకులు దుర్గామాత కమిటీ సభ్యులు సాధారణంగా ఆహ్వానించి శాలువాతో సన్మానం చేసినారు .

వేద పండితుల ఆశీర్వాదం అందజేసినారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బద్దం సంజీవరెడ్డి పాశం సత్తిరెడ్డి కనుకల క్రిష్టయ్య కాసుల వెంకన్న కమిటీ సభ్యులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# నవరాత్రులు భాగంగా ఎల్లికట్ట అంబ భవాని మాత ఉత్సవాలు



**సి కే న్యూస్ షాద్ నగర్ : అక్టోబర్ 8:** షాద్ నగర్ నియోజకవర్గంలోని ఎల్లికట్ట గ్రామంలో వెలిసిన శ్రీ అంబ భవాని మాత దేవాలయంలో రంగా రంగా వైభవంగా నవరాత్రి ఉత్సవాలు జరుగుచున్నవి. ఈ ఉత్సవంలో భాగంగా మంగళవారం 6 వ రోజు లక్ష్మీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన ఎలికట్ట శ్రీ అంబ భవాని మాత దేవి ఈ ఉత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు....

## శ్రీ కోదండ రామాలయంలో సుమారు 300 మంది మహిళా భక్తులు కుంకుమార్చన పూజ కార్యక్రమం.



**సీ కే న్యూస్ ప్రతినిధి (సైదులు) వైరా అక్టోబర్ 8:**శ్రీ కోదండ రామాలయం శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు మిట్టపల్లి శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరుగుతున్న దసరా నవరాత్రి ఉత్సవాల్లో ఆరవ రోజు మంగళవారం శ్రీ మహాలక్ష్మి దేవి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

అర్చకలు బ్రహ్మశ్రీ రంగు పట్ల ప్రసాద్ శర్మ బ్రహ్మశ్రీ తాటికొండల ఆదిత్య అనంతరామ శర్మ ఆధ్వర్యంలో, శ్రీ మహాలక్ష్మి దేవి అమ్మవారి అలంకరణలో భాగంగా అమ్మవారికి గోత్రనామార్చన , విగ్నేశ్వర పూజ, గోమాత పూజ పుణ్యాహవాచనం ,మండపారాధన, కుంకుమార్చన, జపహోమాలు, కనక అభిషేకం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజు సాయంత్రం బతుకమ్మ తీసుకువచ్చి, ఆటపాటలతో మెప్పించిన మహిళలకు బహుమతులు అందజేశారు.

రామాలయంలో ఆరవ రోజు పూజా కార్యక్రమంలో మిట్టపల్లి శ్రీనివాసరావు దంపతులు, మరియు మిట్టపల్లి నాగేశ్వరరావు దంపతులు, పూజలు నిర్వహించారు.

శ్రీ వాసవి వనిత కిట్టి పార్టీ వారు కుంకుమార్చనకు పూజా సామాగ్రి సమర్పించారు. సుమారు 300 మంది మహిళా భక్తులు కుంకుమార్చన పూజలో పాల్గొన్నారు.

పూజా కార్యక్రమంలో దేవీ నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు లగడపాటి కృష్ణమోహన్, మిట్టపల్లి రమణ,మాదినేని కిషోర్, గజ్జల కృష్ణమూర్తి, రాయపూడి నారాయణ, తదితర భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం సాధించిన పూర్ణ కంటి రాణి



**సీ కే న్యూస్ ప్రతినిధి ( సైదులు ) వైరా, అక్టోబర్ 08.** ఖమ్మం జిల్లా, వైరా మండలం, కేజీ సిరిపురం గ్రామానికి చెందిన పూర్ణకంటి రాణి %ఌ/శీ% మల్లవరపు వినోద్ కుమారు, జీవితంలో ఎన్నో ఓడి దుడుకులను ఎదురుకొని ఎంతో కష్టపడి ఇష్టంగా చదివి, కృషి పట్టుదల ఉంటే పేదరికం అడ్డు కాదని నిరూపించింది పూర్ణకంటి రాణి.

మొన్న జరిగినటువంటి 2024 మెగా డి ఎస్సి లో 225వ ర్యాంకు ను సాధించి, ప్రభుత్వ ఉద్యోగం సాధించింది.ప్రభుత్వ ఉద్యోగం రావటం ఎంతో ఆనందంగా ఉందంటూ కుటుంబ సభ్యులు ఆనందోత్సవాలు జరపగా, రాణి కి పలువురు పెద్దలు, గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

## సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయ శంఖుస్థాపన కు పూర్తి ఏర్పాట్లు చేయాలి...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- బోనకల్ మండలం లక్ష్మీపురం లో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల కాంప్లెక్స్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించి, శంఖుస్థాపన కు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి?,ఖమ్మం, అక్టోబర్ 8:**ఈనెల 11న సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయాల శంఖుస్థాపన కు యుద్ధప్రాతిపదన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం బోనకల్ మండలం లక్ష్మిపురం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయ స్థలాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. అక్కడి పరిసర ప్రాంతంలో కలెక్టర్ తిరిగి, సభా వేదిక, శంకుస్థాపన ప్రదేశం, కావాలసిన వసతులు, రోడ్డు మార్గం, భూమి చదును పనుల ఏర్పాట్లపై అధికారులకు సూచనలతో అదేశాలు ఇచ్చారు.

ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, శంకుస్థాపనకు ముందే రెవెన్యూ అధికారులు భూమ పూర్తి సర్వే చేపట్టి సరిహద్దు చుట్టు కంచె ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో భాధ్యతలు పంచుకోవాలని సూచించారు. ఈ నెల 11న డిప్యూటీ సీఎం చేతుల మీదుగ జరిగే శంఖుస్థాపన కార్యక్రమానికి ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. చుట్టుప్రక్కల గ్రామాల నుండి పాఠశాలల విద్యార్థుల సమీకరణ చేయాలని, విద్యార్థులు యూనిఫామ్ లో హాజరయ్యేలా చూడాలని అన్నారు. చుట్టుప్రక్కల గ్రామాల్లో పాఠశాలకు సంబంధించి వివరాలతో చక్కటి ఫ్లెక్సీ తయారుచేసి ప్రదర్శించాలన్నారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలకు సంబంధించి సదుపాయాలు, ఉపాధ్యాయులు, మెరుగైన విద్య, సౌకర్యాల గురించి విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, బోనకల్ మండల తహసీల్దార్ పూర్ణచందర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నా భద్రత కంటే క్షతగాత్రుని ప్రాణాలు ముఖ్యం

- మరోమారు మానవత్వం చాటుకున్న మంత్రి పొంగులేటి
- కరుణగిరిలో రోడ్డు ప్రమాదం
- కాన్వాయ్ ఆపి క్షతగాత్రున్ని ఆసుపత్రికి తరలించిన మంత్రి



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** అరె బాబు ఏమైంది... దెబ్బలు బాగా తగిలినట్టు ఉన్నాయి... ఏం కాదులే నేనున్నా(రోదిస్తున్న క్షతగాత్రునితో)... ముందు అతన్ని కారు ఎక్కించండి.... ఎవరమ్మా అక్కడ (పోలీసు సిబ్బందిని) త్వరగా కిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లండి.... ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా ఆ కారుకు పోలీస్ ఎస్కార్ట్ ను పంపండని మంత్రి పొంగులేటి అన్నారు. ఇది గమనించిన స్థానికులు మానవత్వానికి మారుపేరు పొంగులేటి శీనన్న అంటూ పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్లితే.... తిరుమలాయపాలెం మండల పర్యటనను ముగించుకుని మంగళవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఖమ్మంలోని తన క్యాంపు ఆఫీసుకు మంత్రి పొంగులేటి వస్తున్న సమయంలో కరుణగిరి వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. దీనిని గమనించిన మంత్రి తన కాన్వాయ్ ను ఆపి క్షతగాత్రుని దగ్గరకు వెళ్లి రామర్శించారు. వెంటనే రక్తపుమరకలతో ఉన్న అతనిని కిమ్స్ ఆసుపత్రికి తరలించామని ట్రాఫిక్ సీఐ సాంబశివరావును ఆదేశించడమే కాకుండా తన కోసం వచ్చిన ఎస్కార్ట్ వాహానాన్ని ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా బాధితుని వెంట పంపమని సూచించారు. వెంటనే సీఐ తన సిబ్బంది ద్వారా బాధితున్ని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

## కిన్నెరసాని సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

### కిన్నెరసాని సందర్శనకు వచ్చే పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అభివృద్ధి పనులు చేపట్టాలి.

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 08,** కిన్నెరసాని ప్రాజెక్ట్ పర్యాటనకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కిన్నెరసాని ప్రాజెక్ట్ పార్క్ అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రాజెక్టు పార్క్ నందు చేయవలసిన అభివృద్ధి పనులు, పర్యాటకులకు కల్పించాల్సిన సౌకర్యాలు పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో భాగంగా ఆయన పార్క్ నందు పిల్లలు ఆడుకోవడానికి జారుడు బండ, వెదురుతో నీడ సౌకర్యం, పర్సనల్ బోటింగ్, మరుగుదొడ్ల ఏర్పాటు, మంచినీటి సౌకర్యం కల్పించాలని, పర్యాటకులు భోజనాలు చేయడానికి వీలుగా కోతులు ఇబ్బంది లేకుండా షెడ్లు చుట్టూ మెస్ ఏర్పాటు చేయాలని సూచించారు. డ్వాక్రా సంఘాల ద్వారా క్యాంటీన్ ఏర్పాటుచేసి తక్కువ ఖర్చుతో తినుబండారాలు, టిఫిన్లు మరియు భోజనాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రాజెక్టు పర్యటనకు వచ్చే పర్యాటకులు ఆహ్లాదకరమైన వాతావరణంలో సేదతీరేలా వెలగా మారేడు కరక్కాయ అల్లనేరేడు బంక నక్కేరు తాండ్ర వంటి మొక్కలను వరుస క్రమంలో నాటించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా పెరుకులేషన్ ట్యాంకులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకు కావలసిన ప్రతిపాదనలు వారం రోజుల్లో పంపించాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జి వివేక్ , ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ఎంపీ ఓ నారాయణ, ఏ ఈ సురేష్, బీట్ ఆఫీసర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎన్ ఎస్ ఆధ్వర్యంలో బాలగోపాల్ 15 వ సంస్మరణ సభ..

- "పౌర హక్కుల నేతకు ఘన నివాళి"
- "ఆదివాసీల ఆత్మ బంధువు బాలగోపాల్.."

**"ములుగు జిల్లా సీకే న్యూస్ భార్గవ్"**పౌర హక్కుల సాధన కోసం అహర్నిశలు శ్రమించిన మహోన్నత వ్యక్తి బాలగోపాల్ అని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి అన్నారు.పౌర హక్కుల నేత బాలగోపాల్ 15 వ సంస్మరణ సభ ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో వెంకటాపురం సొసైటి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.పౌర హక్కుల నేతకు ఘన నివాళు లు అర్పించారు. బాలగోపాల్ గతంలో న్యాయస్థానం లో తీర్పులు జరిగి, అన్యాయానికి గురైన ఆదివాసీల పక్షాన న్యాయ పోరాటం చేసి రెస్ జ్యూడికేటా అనే న్యాయ సూత్రాన్ని సాధించినట్లు నర్సింహా మూర్తి తెలిపారు. దీని ద్వారా మళ్ళీ కోర్టులో కేసు ఓపెన్ చేసి న్యాయం కోసం పోరాటం చేసే అవకాశం ఉందన్నారు. ఒకే మనిషి ఒకే విలువ ఉండాలని పోరాటం చేశారని అన్నారు. డబ్బు, పలుకుబడి, కులాన్ని బట్టి విలువ ఇవ్వకూడదు అని బాలగోపాల్ అభిప్రాయం వ్యక్తం చేసినట్లు నర్సింహా మూర్తి తెలియజేసారు. ముఖ్య అతిధులుగా సీనియర్ ఉధ్యాయులు ఎట్టి బాబురావు, చింత సర్వేశ్వర్రావు, సిద్దబోయిన సర్వేష్, కుచ్చింటి చిరంజీవి పాల్గొన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు ఎట్టి బాబురావు మాట్లాడుతూ ఆదివాసీ, బడుగు బలహీన వర్గాల హక్కుల గొంతుక అయి పాలకులను ప్రశ్నించాడని తెలియజేసారు. రాజ్యాంగ బద్ధమైన, న్యాయ మైన శాంతి యుత పోరాటం చేయడం లో ఆయనకు ఆయనే సాటి అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉండి విద్యార్థులకు పాఠాల తో పాటు సమాజాన్ని పట్టి పీడిస్తున్న రుగ్మతల పైన పోరాటం చేసినట్లు ఆయన తెలిపారు. అరుదైన గణిత మేధావి అన్నారు. ఆదివాసీ చట్టాలు అయిన 1/70, పెసా చట్టాల అమలు కోసం ఆదివాసీల పక్షాన బాలగోపాల్ పోరాటం చేసినట్లు ఈ సందర్బంగా చింత సర్వేశ్వరావు పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వేలాది ఎకరాల భూములను ఆదివాసీలకు దక్కడానికి బాలగోపాల్ పోరాటమే కారణం అన్నారు. ఆయన జీవిత ప్రయాణం ఎంతో ఆదర్శవంత మైనదని అన్నారు. న్యాయవాదిగా అణగారిన వర్గాల కోసం న్యాయ పోరాటం చేసినట్లు తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం నిలుపుదల చేయాలని బాలగోపాల్ పాదయాత్ర చేసాడని అన్నారు. ప్రతి మనిషికి కనీస మానవ హక్కులు అవసరం అని తుడుందెబ్బ జిల్లా నాయకులు కుచ్చింటి చిరంజీవి అన్నారు. మొట్టమొదటి సారిగా బాలగోపాల్ సేవల గురించి ఈ ప్రాంత ప్రజలకు పరిచయం చేసిన ఏ ఎన్ ఎస్ నాయకత్వానికి ధన్యవాదములు తెలిపారు.ఆదివాసీల పైన వలస గిరిజనేతరుల మూక దాడులు పెరుగడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దబోయిన సర్వేశ్వర్రావు మాట్లాడుతూ బాలగోపాల్ చరిత్రను పాఠ్యం శాల్లో పొందు పరచాలని కోరినారు. తద్వారా ఆయన నిస్వార్ధ సేవలు ప్రజలకు తెలిసే అవకాశం ఉందన్నారు. ఈ శాతాబ్దపు చరిత్ర గతిని మార్చిన గొప్ప నాయకుడు అన్నారు. జిఓ 3 ని సాధించుటలో బాలగోపాల్ కృషి ఉందన్నారు. ఈ కార్యక్రమం లో వాజేడు మండల అధ్యక్షులు మొడెం నాగరాజు, వెంకటాపురం మండల కార్యదర్శి చేలే రాజేష్, గొంది కామేష్, ప్రశాంత్, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## రెండవ వార్డ్ లో బతుకమ్మ సంబరాలు

కౌన్సిలర్ చెట్ల పావని నరసింహులు ఆధ్వర్యంలో



**సి కే న్యూస్ షాద్ నగర్ :అక్టోబర్ 8:**దసరా నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా షాద్ నగర్ మున్సిపాలిటీలోనీ రెండవ వార్డ్ లోగల ఆఫీసర్స్ కాలనీ, శ్రీ అభయాంజనేయ స్వామి కమాన్ దగ్గర ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ సంబరాలు రంగ రంగ వైభవంగా జరుగుచున్నవి. ఈ సంబరాలలో ఆఫీసర్స్ కాలనీభాగ్యనగర్ కాలనీ, రాఘవేంద్ర కాలనీ, నోబుల్ పార్క్ కాలనీ ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొని ఆట పాటలతో బతుకమ్మ సంబరాలుజరుపుకొనుచున్నారు....

## గుండాల పట్టణంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విప్
- ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య




**సి కే న్యూస్ యాదగిరి గుట్ట (మధు )అక్టోబర్ 8** బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల ఐలయ్య సతీమణి శ్రీమతి బీర్ల అనిత

అందరితో కలిసి బతుకమ్మ సంబరాలు చేసుకున్నారు

రంగు రంగుల పూలను త్రికోణాకారంలో పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు చరుస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలు అనే పాటలను పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ..

: తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పాత్ర ఎంతో విశిష్టమైంది. ఉద్యమ సందర్భాల్లో బతుకమ్మతో ఊరేగింపులు చేసిన తెలంగాణ ప్రజలు తమ తమ అస్తిత్వాన్ని సగర్వంగా ప్రకటించుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరుణంలో బతుకమ్మ ఖండాంతరాలు దాటి ప్రాధాన్యత మరింతగా పెరిగిపోయింది.

# నాణ్యమైన విద్యకు తెలంగాణ రాష్ట్రం మోడల్ గా నిలవాలి...

- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు
- రెగ్యులర్ ఉద్యోగులతో పాటు అవుట్ సోర్సింగ్ సిబ్బందికి నెల నెలా వేతనాలు
- జిల్లా స్థాయి అధికారులు ప్రతి 15 రోజులకు సంక్షేమ వసతి గృహాల్లో రాత్రి బస చేయాలి.. ఉపముఖ్యమంత్రి




**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం, అక్టోబర్ 8:**తెలంగాణ రాష్ట్రాన్ని నాణ్యమైన విద్యకు మోడల్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఉపముఖ్యమంత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖలలో అభివృద్ధి పథకాలు, వరద సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి,
అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ శాఖలచే నిర్వహిస్తున్న హాస్టళ్లు, భవనాలు, కావాల్సిన నిధులు, సమస్యల గురించి సంబంధిత అధికారులతో సమీక్ష చేశారు.

ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, విద్యకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, అంతర్జాతీయ ప్రమాణాలతో పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు విద్య అందించడానికి చర్యలు చేపడుతుందని అన్నారు. జిల్లా అధికారులు ప్రతి 15 రోజులకు ఒకసారి సంక్షేమ వసతి గృహాల్లో రాత్రి బస చేయాలన్నారు. త్వరలో మేము సైతం సంక్షేమ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తామని, తేడా వస్తే వార్డెన్ ను బాధ్యుడిగా చేయమని, సంబంధిత జిల్లా అధికారి పైనే చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రాధాన్యతగా స్కాలర్ షిప్, కాస్మెటిక్ చార్జ్ లు, డయట్ బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లించేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

హాస్టల్ డయట్ బిల్లులు ప్రతినెలా రెగ్యులర్ గా చెల్లిస్తామన్నారు.

2 నెలల క్రితం జరిగిన కలెక్టర్ ల కాన్ఫరెన్స్ లో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి కావాల్సిన భూ సేకరణ చేయాల్సి ఉండగా, 20 పాఠశాలలకు మాత్రమే ప్రతిపాదనలు వచ్చాయని, మిగతా చోట్ల త్వరగా చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలల భవనాల నిర్మాణాలకు రూ. 5 వేల కోట్ల ఖర్చుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. పాఠశాలల పిల్లలకు ఇచ్చే పుస్తకాలు, యూనిఫామ్, స్కాలర్ షిప్ తదితరాలన్ని క్యాలెండర్ తయారుచేసి టైం బాండ్ గా అందజేస్తామన్నారు.

హైవేల నిర్మాణం క్రమంలో స్థానిక రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, రోడ్డు ప్రమాదాల్లో స్థానికులు ప్రాణాలు కోల్పోతున్నారని, హైవే నిర్మాణ సంస్థల నుంచి నిధులు తెప్పించి దెబ్బతిన్న రహదారుల స్థానంలో కొత్తవి నిర్మించాలన్నారు.

ఇటీవల వరదల మూలంగా పైప్ లైన్లు దెబ్బ తినడంతో ఎర్రుపాలెం, కూసుమంచి మండలాల్లో పెద్ద ఎత్తున త్రాగునీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయని, అధికారులు వెంటనే విజిట్ చేసి మరమ్మతుకు గురైన పైప్ లైన్లను శరవేగంగా పునరుద్ధరించాలన్నారు.

వినియోగదారులు ఫోన్ చేసిన వెంటనే విద్యుత్ సిబ్బంది స్పందించాలని, శాఖపరంగా, సిబ్బంది వ్యక్తిగత సమస్యలు ఉంటే వినేందుకు, పరిష్కరించేందుకు కిందిస్థాయి నుంచి నా వరకు వినేందుకు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని ఉపముఖ్యమంత్రి తెలిపారు.

నాణ్యమైన, సంపూర్ణ విద్యుత్తును అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, 2029-30 వరకు రాష్ట్రంలో 20,000 మెగావాట్ల హరిత విద్యుత్తును ఉత్పత్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని ఉపముఖ్యమంత్రి అన్నారు. విద్యుత్ వినియోగం బాగా పెరుగుతున్న నేపథ్యంలో ఆ మేరకు విద్యుత్ సరఫరాకు అవసరమైన ట్రాన్స్ఫార్మర్లు, లైన్లు, పోల్స్ అప్డేట్ చేసుకుంటూ ముందుకు పోవాలి. అందుకు అవసరమైన బడ్జెట్ ఇతర అంశాలను ప్రభుత్వం సిద్ధం చేస్తూ ముందుకు పోతుందని అన్నారు.

సమీక్ష లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఆదేశాలకు అనుగుణంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఊహించని భారీ వర్షాలు, వరదల వల్ల జిల్లాకు చాలా నష్టం వాటిల్లిందని అన్నారు.

విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది మెరుగైన సేవలు అందించి, చాలా తక్కువ సమయంలో పునరుద్ధరణ పనులు చేశారని అభినందించారు. సర్వే ప్రక్రియ పూర్తి చేశామని, బాధితులకు ప్రభుత్వం నుండి నష్ట పరిహారం అందించామని అన్నారు.

ఈ సమీక్ష లో జెడ్పి సిఇఓ దీక్ష రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ పారదర్శకంగా లబ్ధి చేకూరుస్తున్నాం....

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- 40 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ
- 84 మంది లబ్ధిదారులకు 26 లక్షల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/కూసుమంచి, అక్టోబర్ -08:**ప్రజా ప్రభుత్వంలో అర్హులైన వారందరికీ పారదర్శకంగా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి, పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి/షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజలకు మంచి చేసే కార్యక్రమాలను ఇందిరమ్మ రాజ్యంలో మరింత మెరుగ్గా అమలు చేస్తున్నామని అన్నారు. కూసుమంచి మండలంలో 40 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ పథకం క్రింద ఒక్కో జంటకు లక్షా 116 రూపాయల చొప్పున మొత్తం 40 లక్షల 4 వేల 640 రూపాయలను పారదర్శకంగా అందజేశామని మంత్రి తెలిపారు.

అదే విధంగా ఆపదలో ఉన్న 84 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద మొత్తం 26 లక్షల 58 వేల 500 రూపాయల చెక్కులను పంపిణీ చేశామని, అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ జి. గణేష్, కూసుమంచి మండల తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.ద

# కుటుంబ కార్డు ద్వారా అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు....





- రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- జల్లేపల్లి గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి

**సికె న్యూస్ ప్రతినిధి ,తిరుమలాయపాలెం :**కుటుంబ కార్డు ద్వారా అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

మంగళవారం మంత్రి, పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి జల్లేపల్లి గ్రామంలో ఎం.జి.ఎన్.ఆర్.జి.ఎస్. నిధులు రూ. 20 లక్షల అంచనాతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జల్లేపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయలు ఖర్చు చేసి పంచాయతీ సొంత భవనాన్ని ప్రారంభించుకోవడం సంతోషకరమని అన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అక్టోబర్ నెలాఖరు నాటికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద కుటుంబ కార్డు అందించేందుకు సర్వే జరుగుతుందని అన్నారు. కుటుంబ కార్డు ద్వారా రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ, పెన్షన్, రుణమాఫీ మొదలగు అన్ని సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. గ్రామంలో అవసరమైన సిసి రోడ్లను చేపట్టి సంవత్సరం లోపు పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు.

కుటుంబ కార్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. రూ. 2 లక్షల వరకు రుణాలు ఉన్న కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని, వారు భయపడాల్సిన అవసరం లేదని, త్వరలోనే అర్హులందరికీ రుణమాఫీ సొమ్ము జమ చేస్తామని అన్నారు.

కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి గ్రామంలో పంచాయతీ భవనం ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైన చోట నూతన భవనాలు మంజూరు చేస్తామని, పురోగతిలో ఉన్న భవనాలను మంత్రి సహకారంతో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.

గ్రామ పంచాయతీలలో ఉన్న రోడ్డు, డ్రైయిన్ ఇబ్బందులను క్రమ పద్ధతి ప్రకారం పరిష్కరిస్తామని అన్నారు. పంచాయతీకి సొంత భవనం చాలా ఉపయోగపడుతుందని, గ్రామంలో చిన్న, చిన్న సమావేశాల నిర్వహణకు మంచి వేదిక అవుతుందని అన్నారు. గ్రామ పంచాయతీ భవనంలో ఒక రూమ్ ను స్థానిక యువత కోసం రీడింగ్ రూమ్ గా ఏర్పాటు చేసుకోవాలని, దీనికి అవసరమైన పుస్తకాలు, ఇతర సహకారం జిల్లా యంత్రాంగం అందజేస్తుందని అన్నారు.

అనంతరం తిరుమలాయపాలెం ఎంపీడీఓ కార్యాలయంలో 35 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి పథకం క్రింద ఒక్కో జంటకు లక్షా 116 రూపాయల చొప్పున మొత్తం 35 లక్షల 4 వేల 60 రూపాయలను అందజేశారు.

అదే విధంగా తిరుమలాయపాలెం మండలానికి చెందిన 48 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద మొత్తం 17 లక్షల 28 వేల రూపాయల చెక్కులను మంత్రి అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ గణేష్, తిరుమలాయపాలెం మండల తహశీల్దార్ రామకృష్ణ, ఎంపీడీఓ సిలార్ సాహెబు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- కలెక్టరేట్ లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్







**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అక్టోబర్ -08:** తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా జరుపుకొనే బతుకమ్మ ప్రకృతిని పూజించే గొప్ప పండుగ అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

ఏడవ రోజు మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లో కలెక్టరేట్ లోని వివిధ శాఖల మహిళా అధికారులు, ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.

ఈ బతుకమ్మ వేడుకలలో కలెక్టరేట్లోని వివిధ శాఖలలో ఉన్న మహిళలంతా కలిసికట్టుగా పాల్గొన్నారు. కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.... అంటూ ఆట పాటలతో సందడి చేసిన మహిళలు, ఉద్యోగులతో కలిసి జిల్లా కలెక్టర్ కలిసి ఆడి వారిని ఉత్తేజపరిచారు.

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించుకుంటున్న బతుకమ్మ పండుగలో తొమ్మిది రోజులు రకరకాలుగా గౌరమ్మను కొలుచుకొంటూ, కలిసి కట్టుగా అందరూ ఒకేచోట చేరి ఆడుతూ, పాడుతూ బతుకమ్మను పూజించుకొంటారని అన్నారు.

అదే విధంగా జిల్లా అటవీ శాఖ అధికారి కార్యాలయంలో జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రం సింగ్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించగా, అటవీ శాఖ ఉద్యోగులు, సిబ్బంది అందరూ ఇందులో పాల్గొని గౌరమ్మను కొలిచి ఆట, పాటలతో సందడి చేసారు.

## ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు శిక్షణ.





**పోలవరం సికె న్యూస్ ప్రతినిధి, :** పోలవరం మండల పరిషత్ కార్యాలయం నందు మంగళవారం నాడు మండల పరిధిలోని ఉప సర్పంచ్లకు మరియు వార్డు సభ్యులకు శిక్షణా తరగతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఈ శిక్షణా తరగతులు పంచాయతీ పాలన, ఆదాయ వనరులు, పారిశుద్ధ్యం, వీధిలైట్ల నిర్వహణ, మంచినీరు మరియు గ్రామ సభలు మొదలైన వాటి గురించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఇవోపిఆర్డి,ఉప సర్పంచ్ కోరసిక శ్రీను, మంగినకొండ, సిద్ధన వెంకటరత్నం, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం ఎక్సైజ్ పరిధిలోని మద్యం షాపులకు భారీగా దరఖాస్తులు.

- మద్యం షాపులకు టెండర్ వేసుకోండి.
- పోలవరం నియోజకవర్గ ఎక్సైజ్ శాఖ పరిధిలో 12 మద్యం దుకాణాలు.



**పోలవరం సికె న్యూస్ ప్రతినిధి,** పోలవరం నియోజకవర్గం పరిధిలోని మద్యం షాపులకు టెండర్లు వేసుకోవాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ అజయ్ కుమార్ సింగ్ తెలిపారు. స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఏ ఈ ఎస్ అజయ్ కుమార్ సింగ్ మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గ పరిధిలో 12 మద్యం దుకాణాలలో పోలవరం -3, కొయ్యలగూడెం -5, బుట్టాయిగూడెం -4 మద్యం దుకాణాలు ప్రభుత్వం కేటాయించిందన్నారు. వాటికి టెండర్లను వేసుకునేందుకు ప్రజలు ముందుకు రావాలన్నారు. ఈనెల 9వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు టెండర్లు ఆన్లైన్ ఆఫ్లైన్ ద్వారా వేసుకోవచ్చని తెలిపారు. ఒక్కో టెండర్కు రెండు లక్షల చలానా డిడి రూపంలో టోకెన్ చెల్లించి టెండర్ వెయ్యాలన్నారు. ఒక ఆధార్ కార్డు జిరాక్స్, రెండు ఫోటోలు, డిడి తో వచ్చే టెండర్ వేసుకోవచ్చని తెలిపారు. ఒక్కో వ్యక్తి ఎన్ని టెండర్లైనా వేసుకోవచ్చని తెలిపారు. ఒక్కో టెండర్ కు టోకెన్ రూ. రెండు లక్షలు టెండరు దక్కిన దక్కకపోయినా వాపసు రాదన్నారు. టెండరు దక్కించుకున్న వారికి రెండేళ్ల కాలపరిమితికి సంబంధించి లైసెన్సు ఫీజు 55 లక్షలు ఆరు విడతలుగా కట్టాలన్నారు. పోలవరం మండలంకు ఫీజు రూ.55 లక్షలు గా నిర్ణయించారని తెలిపారు. స్వచ్ఛందంగా ప్రజలు టెండర్లు వేసుకోవచ్చన్నారు. ఒక్కో దుకాణానికి 50 టెండర్లు వేయించేలా ప్రభుత్వం టార్గెట్ పెట్టిందని తెలిపారు. టెండర్లను లాటరీ పద్ధతిలో ఈనెల 11 తేదీన ఏలూరు జిల్లా కలెక్టర్ లాటరీ తీస్తారని ఎవరికి లాటరీలో పేరు వచ్చిందో వారికి మద్యం దుకాణం దక్కుతుందన్నారు. పోలవరం ఎక్సైజ్ స్టేషన్లో ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు చేశామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ ఇంచార్జ్ సి ఐ సత్యవతి, ఎస్సై సునీల్ కుమార్, ఎస్సై శ్రీనివాస్ మరియు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలి

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కే. లోకనాథం**



**గొలుగొండ, సికె న్యూస్ ప్రతినిధి,** మండలం లో బంజరు, ఇనాం, ఇతర ప్రభుత్వ భూముల్లో ఏళ్ల తరబడి సాగులో ఉన్న పేదలకు ప్రభుత్వము వెంటనే పట్టాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కె లోకనాథం డిమాండ్ చేశారు. మంగళవారం కృష్ణాదేవి పేట అల్లూరి సీతారామరాజు పాలకులు సిపిఎం మండల కమిటీ సమావేశం కామ్రేడ్ సాపిరెడ్డి నారాయణమూర్తి, అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే సర్వేలలో సాగులో ఉన్న పేదల పేరున సర్వే చేసి రికార్డులను నమోదు చేయాలన్నారు చేపల భూములు అక్రమ దారులకు ఆగమేఘాలపై రికార్డులలో మారుస్తున్న పేదల వరకు వచ్చేసరికి ఏ పని జరగడం లేదన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి నిత్యవసరాల ధరల ఆకాశానికి అంటుకున్నాయని పండగ పూట వేలమంది పేదలు సంతోషానికి కూడా నోచుకోలేక దిగాలుగా ఉంటున్నారు ధరలను అరికట్టకపోతే మరో బంగ్లాదేశ్ పరిణామాలను చవిచూడాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు, శివ, బాలరాజు, బెనేసు జోగిరాజు, కన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాల మేరకు ప్రజలకు సేవలు అందించాలి..

**రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**

**భారీ వర్షాలు, వరదల సందర్భంగా మెరుగైన సేవలు అందించిన విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందిని అభినందించిన ఉపముఖ్యమంత్రి**

**రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి పటిష్ట ప్రణాళిక.. ఉపముఖ్యమంత్రి**



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం, అక్టోబర్ 8:** విద్యుత్ శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలనంది%శీ%చాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ అధికారులతో విద్యుత్ శాఖ పనితీరుపై, విద్యుత్ శాఖ సిఎండి వరుణ్ రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాబోయే కాలానికి అనుగుణంగా విద్యుత్ వినియోగం ఎంత ఉన్న అందించేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. గరిష్ట డిమాండ్ ఉన్న విద్యుత్ సరఫరా అందించామని ఆయన అన్నారు. ఇటీవల కురిసిన అతి భారీ వర్షాలు, వరదల సమయంలో అర్ధరాత్రి సైతం లెక్క చేయకుండా నీళ్లల్లో పనిచేసిన ప్రతి ఒక్క విద్యుత్ ఉద్యోగిని అభినందించారు. ఆపత్కాల సేవలు వేల కట్టలేవని ఆయన అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని, సమస్యలకు స్పందించి, త్వరితగతిన పరిష్కరించాలని ఉపముఖ్యమంత్రి అన్నారు. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఉందని, ప్రభుత్వ దృష్టికి సమస్యలు ఉంటే తీసుకురావాలని అన్నారు.

రాబోయే భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకొని 2029-2030 వరకు గ్రీన్ ఎనర్జీ 20,000 మెగా వాట్ల ఉత్పత్తి చేయడానికి ప్రణాళిక లను సిద్ధం చేస్తున్నామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. రోజు రోజుకు విద్యుత్ వినియోగం పెరుగుతున్న దృష్ట్యా విద్యుత్ వ్యవస్థను మరింత పటిష్ట పరచడానికి కావాల్సిన బడ్జెటును పెట్టుకొని ముందుకు పోతున్నామన్నారు. ట్రాన్స్ఫార్మర్ల పై లోడ్ భారం పడకుండా కావాల్సిన ట్రాన్స్ఫార్మలను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. గృహ జ్యోతి కి సంబంధించి 200 యూనిట్ ల లోపు వారికి ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ఉమ్మడి ఖమ్మం సర్కిల్ పరిధిలో ఇప్పటి వరకు 26 లక్షల వినియోగదారులకు లబ్ది చేకూరిందని తెలిపారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నామని రైతులకు పంటతో పాటు పవర్ తో ఆదాయం వచ్చేలా వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ ప్లాంట్ లు పెడుతున్నామని పైలట్ ప్రాజెక్ట్ కింద సోలార్ మోడల్ గ్రామంగా మధిర లోని సిరిపురం ను ఎంపిక చేయడం జరిగిందని, గ్రామంలోని ఇళ్లకు కూడా సోలార్ ప్యానల్స్ పెట్టి సోలరైజేషన్ గ్రామంగా తీర్చిదిద్దాలని అన్నారు. సోలార్ గ్రామాలుగా పైలట్ ప్రాజెక్ట్ క్రింద మధిర సిరిపురంతో పాటు, కొడంగల్, అచ్చంపేటల్లో కూడా సౌర విద్యుదీకరణ చేస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు పోవడానికి తలసరి ఆదాయం పెరగాలని అందుకు నాణ్యమైన కరెంట్ అందించడంలో కీలకమైన పాత్ర విద్యుత్ శాఖదని అన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడానికి

పోలం బాట కార్యక్రమం చేపడుతున్నారని, వంగిన పోల్ లు , వదులుగా, వ్రేలాడుతూ ఉన్న లైన్ లు ఉండకూదని , అన్నింటిని సరిచేయాలని సూచించారు. కరెంట్ పట్ల అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రాణం చాలా విలువైనదని ఉపముఖ్యమంత్రి అన్నారు. ట్రాన్స్ఫార్మర్ల షెడ్ లను తనిఖీ చేయాలనీ, మరల ట్రాన్స్ఫార్మర్ల ఫైల్యూర్లు ఉండకూడదని ఉపముఖ్యమంత్రి అన్నారు. లైన్ మెన్ లకు ప్రజలతో నేరుగా సంబంధాలు ఉంటాయని, వారి ప్రవర్తన బాగుండాలని అప్పుడే ప్రజలతో సత్ సంబంధాలు మెరుగు పడుతాయని, వారిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని ఆయన తెలిపారు.

సాంకేతిక పరంగా ఎప్పటికప్పుడు వ్యవస్థలో మార్పులు వస్తున్నాయని అందుకు అనుగుణంగా, శిక్షణ అందిపుచ్చుకుని ముందుకు పోవాలని అన్నారు. విద్యుత్ శాఖకు ప్రత్యేకంగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి వారికి ఆధునిక సాంకేతిక తర్ఫీదు అందించాలని , ఇందుకు శిక్షణ కళాశాల ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నట్లు, శిక్షణ తోనే మరింత అభివృద్ధిలోకి వెళతామని చెప్పారు.

విద్యుత్ శాఖలో పదోన్నతులు కల్పించామని, ఖాళీలను పూర్తి చేయడానికి త్వరలో నియామక ప్రకటన వెల్లడిస్తామని తెలిపారు.

లిఫ్ట్ ఇరిగేషన్ కు విద్యుత్ చాలా అవసరం కనుక నిరంతరం వాటిపై పర్యవేక్షణ ఉండాలని, ఆ శాఖతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఎటువంటి విద్యుత్ ఫిర్యాదులకైనా 1912 కి ఫోన్ చేయాలనీ ప్రజలను కోరారు. విద్యుత్ శాఖ ఉద్యోగస్తుల పిల్లల గురించి ఒక ఫథకాన్ని ప్రవేశ పెట్టనున్నట్లు ఉపముఖ్యమంత్రి అన్నారు. సమీక్ష లో ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ, ఇటివల కురిసిన భారీ వర్షాలకు విద్యుత్ శాఖకు రూ. 30 కోట్ల నష్టం వాటిల్లిందని , అర్థరాత్రి సైతం లెక్క చేయకుండా నీళ్ళల్లో యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేశామని తెలిపారు. ట్రాన్స్ఫర్మర్ల ఫెయిల్యూర్లు చాలా వరకు తగ్గించామని ఆయన అన్నారు. తండాలలో విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సిఎండి అన్నారు. ఓవర్ లోడ్ ఉన్న చోట 43% సామర్థ్యాన్ని పెంచామాని తెలిపారు. కొత్త సబ్ స్టేషన్ లను నిర్మిస్తున్నామని అన్నారు. ప్రత్యమ్నాయ సరఫరా అందించడానికి 33/11 కెవి ఇంటెర్లింకింగ్ లైన్ లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రతి సోమవారం విద్యుత్ ప్రజా వాణి ఏర్పాటు చేశామని తెలిపారు. బ్రేక్ డౌన్ లు నెలకొన్నప్పుడు వెంటనే పున్నరుద్ధరించడానికి రియల్ టైం డాటా అక్విజిషన్ ద్వారా సమాచారం వెంటనే సంబంధిత అధికారికి వెళ్తుందని, వెంటనే పున్నరుద్ధరణ చర్యలు చేపడతారని అన్నారు.

సమీక్ష లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదల్లో ఆత్యంత ధైర్య సాహసాలతో విద్యుత్ సరఫరా అందించిన విద్యుత్ సిబ్బందిని అభినందించారు. విద్యుత్ వినియోగం అనుగుణంగా ట్రాన్స్ఫార్మల సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. పంట పొలాల్లో వంగి పోయి ఉన్న విద్యుత్ స్థంబాలను మార్చాలని అన్నారు. ఎప్పుడు ఫోన్ చేసిన క్రింది స్థాయి సిబ్బంది స్పందించాలని ఈ సందర్భాంగా కలెక్టర్ సూచించారు. లైన్ మెన్ ల పని తీరు పై దృష్టి సారించాలని ఆయన తెలిపారు.

అనంతరం సిఎండి, భారీ వర్షాలకు ఆర్థరాతి సైతం లెక్కచేయకుండా మెరుగైన సేవలు అందించిన అధికారులకు మెమెంటో, ప్రశంసా పత్రాలను అందచేశారు.

ఈ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ, మాలోతు రాందాస్ నాయక్, ఇంఛార్జ్ డైరెక్టర్(హెచ్ ఆర్ డి) బి. ఆశోక్ కుమార్, ఇంఛార్జ్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) టి. సదర్ లాల్, ఇంఛార్జ్ డైరెక్టర్ (ఫైనాన్స్) వి. తిరుపతి రెడ్డి, ఇంఛార్జ్ డైరెక్టర్ ఆపరేషన్ టి. మధుసూదన్, సీజీయంలు కె రాజుచౌహాన్, కె. కిషన్, కె.ఎన్. గుట్ట, బికం సింగ్, సర్కిళ్ల ఎస్ఈ లు, తదితరులు పాల్గొన్నారు.

# కుల వృత్తులను ప్రోత్సహించేందుకు చెరువులలో, కుంటలలో చేప పిల్లలు విడుదల....





- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- జలాశయం పూర్తి సామర్థ్యం మేరకు చేప పిల్లలు, రొయ్యలను విడుదల చేస్తాం
- పాలేరు జలాశయంలో ఉచితంగా చేప పిల్లలను విడుదల చేసిన మంత్రి

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/కూసుమంచి, అక్టోబర్ -08:** ఇందిరమ్మ రాజ్యంలో కులవృత్తులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా చేప పిల్లలను అనేక చెరువులలో, కుంటలలో విడుదల చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

మంగళవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలో పర్యటించి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి,

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ తో కలిసి పాలేరు జలాశయంలో చేప పిల్లలను విడుదల చేసారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పాలేరు రిజర్వాయర్ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అనేక చెరువులు, కుంటల, నీటి వనరులలో కుల వృత్తులను ప్రోత్సహించేందుకు ఇందిరమ్మ రాజ్యంలో ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలు విడుదల చేస్తున్నామని అన్నారు.

జలాశయం సామర్థ్యం మేర మరో 5 లక్షల చేప పిల్లలు, రొయ్య పిల్లలు విడుదల చేయాలని స్థానిక మత్స్యకారులు కోరారని, వారి విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలిస్తూ పూర్తి సామర్థ్యం మేర జలాశయంలో చేప పిల్లలు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.

సెప్టెంబర్ మొదటి వారంలో వచ్చిన వరదల్లో మత్స్యకారులు వినియోగించే వలలు, తెప్పలు కొట్టుకొని పోయాయని, వరదల వల్ల నష్టం జరిగిన మత్స్యకారులకు త్వరలోనే ప్రభుత్వం తరపున ఆదుకుంటామని, మత్స్యకారులను ఆదుకోవడంలో యుద్ధ ప్రాతిపదికన పని చేస్తామని అన్నారు.

పేదల ముఖంలో నవ్వు చూడాలనేదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, మహిళలు కట్టిన రివాల్వింగ్ ఫండ్ విడుదల జరిగేలా చూస్తానని అన్నారు. రేకుల షెడ్డులో చేప పిల్లలు అమ్ముతున్నారని, హైవే పక్కన షాప్ పెట్టుకుంటామని కోరారని, దానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తానని మంత్రి తెలిపారు.

వరదల కారణంగా దెబ్బతిన్న ఇండ్లకు కొంత పరిహారం అందించామని, నదీ ప్రవాహం సమీపంలో ఉన్న ప్రజలు మరోచోట ఇల్లు కట్టుకుంటామని కోరారని, మరో చోట ఇండ్ల స్థలం అందించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.


కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ, పాలేరు రిజర్వాయర్ 1700 హెక్టార్ల విస్తీర్ణంలో ఉందని, దీనిలో 7 లక్షల చేప పిల్లల విడుదల చేశామని అన్నారు. జలాశయంలో మరో 6 లక్షల చేప పిల్లలు విడుదల చేయాలని మంత్రి సంబంధిత అధికారులకు సూచించారని, చేప పిల్లలతో పాటు రొయ్యలు కూడా విడుదల చేస్తున్నామని అన్నారు.

కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన అర్జిలను స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. రివాల్వింగ్ ఫండ్ అంశం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలకు ఉన్న ఇబ్బందుల పరిష్కారానికి అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ గణేష్, మత్స్య శాఖ ఉప సంచాలకులు ఆర్. లక్ష్మీ నారాయణ, ఇన్చార్జి జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, మత్స్య సంఘం ప్రతినిధులు, మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణి దీపిక ఫోటోషూట్.. కల్కి ఆవిర్భావానికి డేట్ ఫిక్స్



ఇటీవలే కల్కి 2989 ఏడి చిత్రంలో నటించింది దీపిక పదుకొనే. కెరీర్ లో తొలి బిగ్గెస్ట్ పాన్ ఇండియా హిట్ అందుకుంది. కల్కి ప్రమోషన్స్ లో బేబి బంప్ తో కనిపించింది. ఇంతలోనే ఇప్పుడు బిడ్డను కనేందుకు కూడా సిద్ధమైంది. అయితే దీపిక బేబి బంప్ నిజమా కాదా? అంటూ నెటిజనులు కొందరు సందేహించిన క్షణం.. నెలల తరబడి కొందరి వెటకారం అవమానాలు చవి చూసింది ఈ మేటి నటి. కొందరు బేబీ బంప్ నిజమే అన్నారు. మరికొందరు దాని ఆకారం మారుతూనే ఉందని వ్యంగ్యంగా మాట్లాడారు. ఘాటు మోటు వ్యాఖ్యలు సోషల్ మీడియాల్లో ఎన్నో. ఇవన్నీ రకరకాల పుకార్లకు ఆజ్యం పోశాయి. అయితే దీపిక అన్నిటికీ ఇలా సమాధానమిచ్చింది. తన భర్త రణవీర్ సింగ్‌తో కలసి తన బేబీ బంప్ ఫోటోషూట్ ని షేర్ చేయడం ద్వారా అన్నిటికీ చెక్ పెట్టింది.ఒక చక్కని ఫోటోలో దీపిక నలుపు రంగు సూట్ - లేస్ బ్రాలెట్ కాంబోను ధరించి కనిపించింది. తన బేబి బంప్ ని ఈ ఫోటోషూట్ విస్తారంగా ప్రదర్శించింది. తనదైన మార్క్ చిరునవ్వుతో దీపిక వెలుగులు నింపింది. ఇక బేబి బంప్ ని ఆవిష్కరించే అందమైన నల్లటి పారదర్శక దుస్తులలో దీపిక ఫోజులు ఇప్పుడు వైరల్ గా మారుతున్నాయి. ఈ స్పెషల్ ఫోటోషూట్ బేబి బంప్‌ని అందంగా చూపించింది. %ూశ్రీంశీ =ఘుం% - 'ది గోట్' రొమాంటిక్ సెల్ఫీ అదుర్స్ చాలా ఊహాగానాల తర్వాత దీపికా - రణవీర్ సింగ్ ఈ ఏడాది ఫిబ్రవరిలో తొలి బిడ్డ గురించి ప్రకటించారు. తమ బిడ్డ సెప్టెంబర్ 2024లో జన్మిస్తుందని తెలిపారు. ఈ పోస్ట్‌కు ఆలియా భట్, ప్రియాంక చోప్రా జోనాస్, విక్రాంత్ మాస్సే, ఆయుష్మాన్ ఖురానా, సోనమ్ కపూర్ అహూజా వంటి సహచరుల నుండి చాలా ప్రేమ లభించింది. ప్రస్తుతం దీపిక-రణవీర్ జంట బిడ్డ ఆగమనం కోసం మంచి చోటు (ఆస్పత్రి) వెతుకుతున్నారు. ప్రణాళిక ప్రకారం అన్నీ జరిగితే.. సెప్టెంబర్ 28న సౌత్ బాంబేలోని ఆసుపత్రిలో బిడ్డకు జన్మనిస్తుంది. ప్రస్తుతం కాబోయే తల్లి దీపిక తన పని నుండి విరామం తీసుకుని ప్రతిదీ ఆస్వాధిస్తోంది. ఎట్టకేలకు లండన్‌లో ప్రసవం వార్తలకు కూడా చెక్ పడిపోయింది. గర్భిణి దీపిక ఫోటోషూట్ ని వీక్షించాక.. కల్కి ఆవిర్భావానికి డేట్ ఫిక్స్ అయిందంటూ అభిమానులు సరదాగా వ్యాఖ్యానిస్తున్నారు. కల్కి చిత్రంలోను యాధృచ్ఛికంగా దీపిక పాత్ర గర్భాన్ని మోస్తుంది.



## మచ్చలేని పూల చీరలో వాణి కపూర్



## రలతో పాయల్ ప్రేమ వ్యవహారం

# హీరోయిన్ తో శ్రీనువైట్ల ఫీట్లే చేయించినట్లున్నాడు?



సాధారణంగా స్టార్ హీరోల సినిమాల్లో హీరోయిన్లకు పెద్దగా పడి ఉండదు. చాలా వరకూ వాళ్ల పాత్రలు తెరపై కనిపించి వెళ్లామా? లేదా? అన్నట్లే ఉంటాయి. కొరటాల శివ సినిమాల్లో హీరోయిన్ల పాత్రకు అధికా ప్రాధా న్యత ఉంటుంది. తాజా సినిమా దేవర మినహాయిస్తే గత చిత్రాల్లో నాయికలకు మంచి ప్రాధాన్యత ఇచ్చారు. అలాగే శ్రీనువైట్ల కూడా చాలా సినిమాల్లో హీరోయిన్ల పాత్రలకు పెద పీట వేస్తుంటారు. తాజాగా ఆయన దర్శకత్వం వహించిన %-%విశ్వం%-% సినిమాలో హీరోయిన్ కావ్యాథాపర్ పాత్రకు చాలా ప్రాధాన్యత ఉన్నట్లు తెలుస్తోంది. ఏకంగా అమ్మడిని ఔట్ పుట్ కోసం బాగానే ఇబ్బంది పెట్టినట్లు తెలుస్తోంది. వైట్ల ఆమెకి సవాల్ విసిరేక పాత్ర ఇచ్చినట్లు తెలుస్తోంది. రిలీజ్ నేపథ్యంలో కావ్యాథాపర్ తన పాత్ర విషయాలు పంచుకుంది. %-% ఈ సినిమా షూటింగ్ ఇటలీ, మనాలీ, హిమాచల్ ప్రదేశ్ లాంటి చోట జరిగింది. కొన్నిసార్లు మైనస్ డిగ్రీల వాతావరణంలో షూటింగ్ చేసాం. చాలా ఇబ్బందిగా అనిపించింది. ఆ వెంటనే మళ్లీ అధిక ఉష్ణోగ్రతల్లోనూ షూటింగ్ నిర్వహించాం. అలా కూడా చాలా అసౌకర్యంగా పీలయ్యాం. కొన్నిసార్లు కొండ పర్వాతాలు ఎక్కాల్సి వచ్చింది. ఇలా సినిమా కోసం చాలా కష్టపడ్డాం. షూటింగ్ సమయంలో చాలా సవాల్ గా అనిపించింది. శారీరకంగా బాగా కష్టపడాల్సి వచ్చింది. ఈ సినిమా చేసిన తర్వాత నాకో నమ్మకం కలిగింది. తదుపరి ఎలాంటి కష్టమైన పాత్ర అయినా ధైర్యంగా చేయొచ్చు అని అర్థమైంది. ఈ సినిమా షూటింగ్ గొప్ప అనుభూతిని పంచింది%-% అని తెలిపింది. ఈ అమ్మడు %-%డబుల్ ఇస్మార్ట్%-% తో టాలీవుడ్ కి పరిచయమైన సంగతి తెలిసిందే. తొలి సినిమా ఆశించిన ఫలితాలు సాధించలేదు. %-%విశ్వం%-% అమ్మడికి రెండవ సినిమా.